RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న ప్రజలు 12

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :141 ఆదివారం , సెప్టెంబర్ 07, 2025, పేజీలు -20 వెల :5/-



## నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

**-ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం -భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం



2



## పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పు

**కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు**

- కాళేశ్వరంతో కమిషన్లు లాగారు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం - మిగతా2లో

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

**కోటి రూపాయల కలశం తస్కరణ**



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. 2లో



## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

**అపోలోకు తరలించి చికిత్స**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు– వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం - మిగతా2లో

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

**కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు**

ఫామ్‌హౌస్.. చర్చలు



2

## ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి గేమ్ ఛేంజర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ– ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు - మిగతా2లో



## జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

**రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు**

**ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

న్యూఢిల్లీ : జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ– తీసుకున్న దని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ స్పష్టంచేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానంకాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో



5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో - మిగతా2లో

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

**-ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత**
**-మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా - మిగతా2లో



## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

**ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం**

న్యూఢిల్లీ: అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం ——→ 2లో



## ఆపరేషన్ సిందూర్ మూ(డ్రోజుల్లో ముగియలేదు

2లో





2లో

## ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

## మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

**-పులకించిన భక్తజనం**
**-శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం**
**-ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో - మిగతా2లో





## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

**ఏళకలుగా లడ్డూ కోసం యత్నిస్తున్న దశరథ గౌడ్**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మక మైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది.- మిగతా2లో





## కవిత ఓ కొరివి దయ్యం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్న కవిత కూడా ఓ కొరివి దయ్యం అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. 2లో

## వేములవాడ మునుపెన్నడూ లేనంత అభివృద్ధి

(తెలంగాణపత్రిక)వేములవాడ: వేములవాడ నియోజకవర్గం స్థానికుడే ఎమ్మెల్యే కావడంతో ప్రజల ప్రతి సమస్యపై పూర్తి అవగాహన కలిగిన ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. పల్లె పల్లెకు రహదారులు, ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, రైతులకు సాగునీరు సకాలంలో సహాయం, యువతకు ఉపాధి ప్రతి రంగంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ మార్పు, ఈ వేగం కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతు వల్లే సాధ్యమైందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుపై ప్రశంసల జల్లు కురిపించిన నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అభివృద్ధి మోడల్‌గా నిలపడం లక్ష్యమని స్పష్టం చేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

**-మొదటి పేజీ తరువాయి:** ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది

# సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

**-మొదటి పేజీ తరువాయి:** శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

# యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

**-మొదటి పేజీ తరువాయి:**వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

**-మొదటి పేజీ తరువాయి:** అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

**-మొదటి పేజీ తరువాయి:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు.మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు.

## జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

**-మొదటి పేజీ తరువాయి:**కాంగ్రెస్ మంత్రులు కూడా రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికారతా కమిటీలో ఉన్నారని, ఆ విషయం విపక్షాలకు తెలియకపోవడం ఏమిటని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. తాను చెప్పినది తప్పని విపక్ష నాయకులు నిరూపిస్తే తాను క్షమాపణ చెప్పేందుకు కూడా సిద్ధమైనని అన్నారు. 'నాకు ఎలాంటి భేషజాలు (ఇగో) లేవు. నేను క్షమాపణ చెప్పేందుకు కూడా సిద్ధమే. కానీ, వాళ్లు అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. విషయంపై మీకు అవగాహన లేకపోతే కనీసం మౌనంగానైనా ఉండండి' అని నిర్మలా సీతారామన్ అన్నారు. రెండు టాక్స్ స్లాబ్ రేట్లకు జీఎస్‌టీ కౌన్సిల్ ఆమోదం నాలుగు టాక్స్ స్లాబ్ రేట్లపై కాంగ్రెస్ సహా పలు విపక్షాలు కేంద్రంపై విమర్శలు సాగిస్తూ వచ్చాయి. అయితే గత బుధవారంనాడు నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ రెండు టాక్స్ స్లాబ్ రేట్లకు ఆమోదం తెలిపింది. సెప్టెంబర్ 22 నుంచి ఇది అమల్లోకి రానుంది. గతంలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా నాలుగు జీఎస్‌టీ స్లాబ్‌లు ఉండగా, కౌన్సిల్ ఇప్పుడు 12 శాతం, 28 శాతం స్లాబ్‌లు తొలగించింది. కానీ, లగ్జరీ, సిన్ ప్రోడెక్ట్‌లకు కొత్తగా 40 శాతం స్లాబ్ తీసుకువచ్చింది.

## కవిత ఓ కొరివి దయ్యం

**-మొదటి పేజీ తరువాయి:**కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో 2-ఇబిఔ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

**-మొదటి పేజీ తరువాయి:** నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు- పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

**-మొదటి పేజీ తరువాయి:** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమిషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమిషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

**-మొదటి పేజీ తరువాయి:** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ-అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిగేమ్ ఛేంజర్

**-మొదటి పేజీ తరువాయి:** ఖమ్మం - దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటు-లో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ ఎ లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి - జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఛైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

**-మొదటి పేజీ తరువాయి:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

**-మొదటి పేజీ తరువాయి:**ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది.

## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

**-మొదటి పేజీ తరువాయి:**తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళు ్లగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ- సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## తెలంగాణ ఉద్యమకారుడు, కార్మిక హక్కుల పోరాట యోధుడు జీ. ఎల్లయ్య గారికి శ్రద్ధాంజలి

**-భారతి నగర్ ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీలో నివాళు లర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక





తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ కార్మిక నాయకుడు, భెల్ యూనియన్ నేత జీ. ఎల్లయ్య గారి మరణం పట్ల రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ హరీష్ రావు గారు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, పటాన్‌చెరు బిఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు, భెల్ యూనియన్ ప్రతినిధులు మరియు బిఆర్ఎస్ నాయకులు భారతి నగర్ డివిజన్‌లోని ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీలో నివాళులర్పించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ -జీ. ఎల్లయ్య గారు ఒక సాధారణ కార్మికుడిగా ప్రారంభించి, భెల్ కార్మికులందరికీ బలమైన గొంతుకగా నిలిచారని, కార్మిక హక్కుల కోసం చేసిన నిరంతర పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర అపూర్వమని, కార్మిక లోకానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎల్లయ్య గారి మరణం కార్మిక సమాజానికే కాకుండా తెలంగాణకు తీరని లోటని వ్యాఖ్యానిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తలరాతలు రాసేది బ్రహ్మదేవుడు అయితే బడి రాతలు రాయించి మన భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులు

**-కేంద్ర మంత్రివర్యులు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంగారెడ్డి విచ్చేసిన సందర్భంగా**

సంగారెడ్డి సెప్టెంబర్ 06(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డికి విచ్చేసిన కేంద్ర మంత్రివర్యులు మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారికి స్వాగతం పలికిన మెదక్ ఎంపీ ఎం రఘునందన్ రావు సార్ గారికి మరియు కొనసాగతం పలికి చాలువతో సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మరియు శ్రీ కొండాపురం జగన్ బిజెపి అధ్యక్షులు, మరియు ఎంబిసి కులాల జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు స్వాగతం పలకడం జరిగినది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డికి విచ్చేసినటువంటి కేంద్ర మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేయడం జరిగినది. ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నటువంటి ఉపాధ్యాయులను తలరాతలను రాసినటువంటి బ్రహ్మదేవుడు కూడా ఉపాధ్యాయులు చేసే పని చేయలేరని ఆయన తెలిపారు. గురుబ్రహ్మ గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అని నమ్మినటువంటి ప్రతి విద్యార్థికి గురువు ఉంటాడని ఆయన తెలిపాడు.

# ఘనంగా గ్రామ గ్రామాన గణనాథుల శోభాయాత్ర







**-వాడవాడనా గణనాథులకు హారతులు పట్టిన భక్తులు..**

**-మహిళల కోలాట నృత్యాల తో ఊరేగింపు..**

**-గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు...**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 6( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని 26 గ్రామాలలో గణనాథుల విగ్రహ నిమజ్జనా కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి భక్తులు కన్నుల పండుగ జరుపుకున్నారు. శుద్ధ చవితి మొదలుకొని, శుక్రవారం వరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు జరుపుతూ, ప్రసాదం నివేదన చేస్తూ, గణపతి మండపాల ముందు మహా అన్నదానాలను ఏర్పాటు చేస్తూ, కుంకుమ పూజలు, దీపాలంకరణ పూజలు చేస్తూ, ప్రతిరోజు భజనలు చేస్తూ, నవరాత్రి ఉత్సవాలను భక్తులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. గణపతి విగ్రహాల నిమజ్జన ప్రక్రియలో భాగంగా గణనాథుని సన్నిధిలో ఉన్నటువంటి కలశం, లడ్డు వేలం పాటను, భక్తులు పోటాపోటీగా పోటీపడుతూ , గణనాథుని సన్నిధిలోనున్న కలశం, లడ్డు కోసం చేజిక్కించుకునే ప్రయత్నంలో భక్తులు పోటీపడుతూ , వేలం పాటను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం గణపతి విగ్రహాన్ని కదిలించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించేందుకు ట్రాక్టర్లను విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. ట్రాక్టర్కు మైక్,భక్తి పాటలు వచ్చే విధంగా జనరేటర్ అమర్చి, భక్తులు గణనాథులకు విగ్రహాలకు విలవిల మెరిసే విధంగా, అద్భుతమైన లైటింగ్ ఏర్పాటు చేసి వాడవాడనా ఊరేగింపులు జరుపగా, భక్తులు భక్తి పరవశంతో టెంకాయలు కొడుతూ, ప్రసాదాలు నివేదిస్తూ,గణనాధున్ని కుటుంబ సమేతంగా విచ్చేసి వేడుకున్నారు. గణనాధుల శోభాయాత్రలో చిన్న పెద్ద కలిసి చిందులేస్తూ, గణపతి బప్పా మోరియా అంటూ, సంతోషంగా గడిపారు.వీణవంక శివాలయం ఆధ్వర్యంలో మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని,కోలాటం చేస్తూ, గ్రామస్తులను ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలను అందజేశారు. రాత్రి 10 గంటల సమయంలో శోభాయాత్ర ముగిసిన తర్వాత వీణవంక పోలీసుల గట్టి భద్రత బందోబస్తు నడుమ,వీణవంక చెక్ డ్యామ్ పరిసర ప్రాంతాలలో, వీణవంక సమీప గ్రామాల కు చెందిన గణనాథులను నిమజ్జనం చేశారు. మిగతా గ్రామాల వారు వారి గ్రామాల్లోని సమీప జలాశయాలలో గణనాథులను నిమజ్జనం చేశారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-వార్డు సభ్యులు మహేష్. 28వ వార్డుకౌన్సిలర్**

**-అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి**

సంగారెడ్డి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి







సంగారెడ్డి పట్టణంలోని సాయి నగర్ కాలనీలో 28వ వార్డులో హనుమాన్ మందిర్ పక్కన ముందుగా వినాయక మండపంలో మహాగణపతిని ప్రతిష్ఠ చేయడం జరిగినది. మంటపంలో నవరాత్రులు మూసినటువంటి విఘ్నేశ్వరులను గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని 28 వ వార్డు కౌన్సిలర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజలలో భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో విఘ్నేశ్వరుడిని ఆకాంక్షించారు. ఈ యొక్క కాలనీ చెందినటువంటి పెద్దలు మరియు సత్యనారాయణ, వాకర్స్ అసోసియేషన్ పెద్దలు మురళీధర్, కలసి చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీకి చెందినటువంటి వారే కాకుండా తోటి కాలనీ వారు కూడా వచ్చి భోజనాలు చేసుకోవాలని తెలపడం జరిగినది. విఘ్నేశ్వరుడి పూజలు ఆశీస్సులతో ఘనపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని నమ్మకంతో తెలపడం జరిగినది. యువకులు పెద్దలు అందరు కలిసి అన్నదాన ప్రసాదంలో పాల్గొని వినాయకుని ఆశీస్సులు దేవుడు ఘనపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ అన్నదానం శుక్రవారం సాయంత్రం చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలందరూ కాలనీవాసులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాయి నగర్ కాలనీ పెద్దలందరూ పాల్గొన్నారు. యువకులు ముందుండి నడిపించిన సభ్యులందరికీ మహేష్ తరఫున అభినందనలు తెలిపారు.

## మాచాపూర్ గ్రామంలో యూరియా కొరత

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6



మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామం వళ్లంపల్లి సొసైటీ లో యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సొసైటీలో యూరియా బస్తాలు తగినంత ఇవ్వకపోవడం మూలాన యూరియా సరిపోక తీవ్ర కొరత ఏర్పడిందని సొసైటీ అధికారులు కూడా తగిన సమాధానం ఇవ్వడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్, ప్రభుత్వం స్పందించి తగినంత యూరియా సరఫరా చేయగలరు అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాచాపూర్ గ్రామ రైతులు శ్రీనివాస్,శంకర్, నరేష్,రాజ్ కుమార్,గంగాధర్,లక్ష్మీనారాయణ, రఘు,రమేష్ హన్మాండ్లు, గట్టయ్య, నర్సింలు,రాజేష్, గంగన్న, సురేష్, లక్ష్మిరాజం,నాగరాజ్,అశోక్, కృష్ణారెడ్డి ,రాజారెడ్డి,నాగరాజు, రమేష్,రైతులు పాల్గొన్నారు.

## నెరవేరిన సంవత్సరాల కళ.. దాదిగూడెంకు నూతన మత్స్యసహకార సంఘం



పఠాన్ చేరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మత్స్యకారుల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల మరియు దాదిగూడెం గ్రామస్తుల పరస్పర అవగాహనతో పాటు నీలం మధు గారి సంపూర్ణ సహకారంతో దాదిగూడెంకు నూతన మత్స్యకార సంఘం ఏర్పడింది. ఊట్ల నుంచి దాదిగూడెం మత్స్యకారులకు చేపల పెంపకానికి ఐదు కుంటలను కేటాయిస్తూ ప్రభుత్వం ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఆ ప్రొసీడింగ్స్ కాపీని శుక్రవారం చిట్కుల్‌లోని ఎన్ఎమ్ఆర్ క్యాంపు కార్యాలయంలో నీలం మధు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన దాదిగూడెం మత్స్యకారులు నీలం మధును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, టీఎంపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దాదిగూడెం అధ్యక్షులు దాది రమేష్, మత్స్యకారులు మోతె కృష్ణ, ఆంజనేయులు, కృష్ణ, భాస్కర్, మధు, నర్సింగ్ రావు, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత, దైవభక్తి సమ్మేళనమే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సురభి రమేష్ రావు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక)



ఐక్యత, దైవభక్తి సమ్మేళనమే గణేష్ నవరాత్రి ఉత్సవాలు అని జనని రెసిడెన్స్ అధ్యక్షుడు, ఆదిత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురభి రమేష్ రావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధి ఆదిత్యనగర్ లోని జననీ రెసిడెన్స్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన లంబోదరుని వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుని సన్నిధిలో సుమారు 30 మంది చిన్నారులను, 10 మంది అతిథులను ఆయన శాలువాతో సత్కరించి వారికి మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రావు మాట్లాడుతూ, చిన్నారుల్లో ఐక్యత, దైవభక్తి పెంపొందించడంతోపాటు పిల్లలకు చదువు, సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, అపార్ట్మెంట్ వాసులు, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కర్దనూరులో వినాయక స్వామి దేవాలయ దర్శనం చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ సిద్ది వినాయక స్వామి దేవాలయంను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీఐ విజయ్ కృష్ణ, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్డే కుమార్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో జహీరాబాద్ పోలీసుల వినాయక నిమజ్జనం

జహీరాబాద్ నియోజకవర్గం, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 06,



జహీరాబాద్ పట్టణంలోని ప్రజలు గణేశుని నిమర్జనం ఎంతో శాంతియుతంగా జరుపుకొన్నారని స్థానిక సి.ఐ శివలింగం గారు మరియు టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ మరియు రూరల్ ఎస్.ఐ కాశీనాథ్, మరియు చిరాగ్ పల్లి ఎస్.ఐ గారు తెలుపుతూ, వారు కూడా నిమజ్జనం లో పాల్గొని నారింజ చెరువులో గణేశుని నిమజ్జనం చేసి ఆ గణేశుని ఆశీర్వాదలు పొందుతూ, ప్రజలతో పాటు పోలీసులు కూడా పాల్గొనడం ఎంతో ఉత్సాహన్ని చూపిస్తూ వారి యొక్క భక్తితో శ్రద్దలతో పాటు వారి విధులు కూడా నిర్వర్తించడం ఎంతో గమనార్వ0.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రూ 11 వేల తో అత్యధిక ధర పలికిన వీణవంక యాదవ సంఘం లడ్డు..

**-వేలంపాటలో చేజిక్కించుకున్న కొమ్ము కొమురయ్య..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, చివరి రోజున లడ్డు వేలం పాట నిర్వహించగా, పోటాపోటీగా భక్తులు వేలంపాటలో పాల్గొనగా, గత సంవత్సరం రూ 10,600 లకు ధర పలకగా , ఈ సంవత్సరం రూ 11,000 లకు అత్యధికంగా వేలం పాట పాడి కొమ్ము కొమురయ్య చేజిక్కించుకున్నారు.

## రాయికల్ పట్టణ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం



రాయికల్ సెప్టెంబర్ 06(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో అవసరమైన అభివృద్ధి పనుల ప్రాధాన్యత ప్రకారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరదల సమయంలో పట్టణంలో వరద నీరుకు అవసరమైన ప్రత్యేక డ్రైనేజీలు నిర్మాణం, చౌరస్తాలలో సుందరీకరణ పనులు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికలు అభివృద్ధి, పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర పనుల విషయంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,ఏఈ లక్ష్మీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

లయన్స్ క్లబ్ అఫ్ రంగనాయక డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మెన్ శ్రీనిధి చిట్స్ మేనేజింగ్ డైరెక్టర్ హనమంద0డ్ల రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోమీరే అర్షిత డిగ్రీ ఫస్ట్ ఇయర్ అమ్మాయి కి చదువుకోవడానికి 11000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రంగనాయక క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, LCF కో ఆర్డినేటర్ కొమ్ము కరుణాకర్, లింగాల తిరుపతి రెడ్డి, బండి సంపత్, కొమ్ము అశోక్, కొమ్ము మోహన్ తదితర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## పటాన్చెరు పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పారిశ్రామిక వాడలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. శ్రీ సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో పనిచేస్తున్న 59 ఏళ్ల కార్మికుడు అమర్ సింగ్ యంత్రంలో పడి తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన అమర్ సింగ్‌ను సహోద్యోగులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో ఆయన కుడిచేయి పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యింది. ప్రమాదం జరిగిందన్న సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పరిశ్రమ ముందు ధర్నాకు దిగారు. కంపెనీ యాజమాన్యం ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించి తగిన నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# 9న చలో వరంగల్, లంబాడి JAS పిలుపు

తెలంగాణ పత్రికా రిపోర్టర్ సెప్టెంబర్ 6

లంబాడీల శాంతి ర్యాలీకి తరలిరావాలి లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల వైఖరి స్పష్టం చేయాలి. తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్దికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారు. లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారు.శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారు. కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే.! దేశంలో అన్ని కులాల సామాజిక హోదా ఒకే రకంగా లేదు. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్టాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్టాల్లో ఓసీ లుగా ఉన్నారు అదేవిధంగా గిరిజన తెగలు సైతం అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేరు. కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీ లోను మరియు ఎస్సీ, బీసీ లోను వారి ప్రాంత సామాజిక సంస్కృతిక హోదాను బట్టి కొనసాగుతున్నారు. దేశం మొత్తం స్వాతంత్ర పూర్వం బ్రిటిష్ పాలనలో ఉంటే తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉంది. తెలంగాణ లో ఉన్న లంబాడీలకు వందల సంవత్సరాలు చదువులేదు, ఉపాధి లేదు ముక్యంగా అత్యంత వివక్షతకు దోపిడీకి గురై కులసమజానికి దూరంగా నెట్టివేయబడ్డారు. స్వతంత్రం సిద్ధించే నాటికి తెలంగాణ నిజాం పాలనలోనే సంస్థానంగా ఉంది. కనుక రాజ్యాంగం అమల్లోకి వచ్చే నాటికి తెలంగాణలో ఉన్న కోట్లాది మంది ప్రజల యొక్క సామాజి హోదాపై కేంద్ర ప్రభుత్వం వద్ద గానీ తెలంగాణ వద్ద గానీ స్పష్టమైన సమాచారం లేదు. కనుక లంబాడీలు ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో జాప్యజరిగింది. రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేర్చాయి అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హోదా దక్కింది. ఎస్టీ హోదా ను కాపాడుకుందాం ! తెలంగాణలో 30 లక్షల వరకు ఉన్న లంబాడి గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకపడున్నారు. అక్షరాస్యతలో 30 శాతానికి మించి లేరు. విద్యా ఉపాధిలో లో 6శాతం లోపే ఉన్నారు, మెజార్టీ తండాలకు నేటికి ప్రాథమిక పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్ వాడి కేంద్రాలు లేని లేవు, మెజార్టీ లంబాడి బిడ్డలకు పక్క గృహాలు లేవు. తండాల్లో అంతర్గత రోడ్లు మురికి కాలలు అసలే లేవు. నేటికిని లంబాడి బిడ్డలు ఇతర వర్గాల చేతిలో మోసాలకు వివక్షతకు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో లంబాడీలు ఎస్టీ హోదాను కోల్పోతే భవిష్యత్తు ఆగామ్య గోచరమే అవుతుంది. కనుక లంబాడీల ఎస్టి హోదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ సంతకం కావాలి శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి మండలానికి నియోజకవర్గానికి జిల్లాలకు రాష్ట్ర స్థాయి వరకు ఐక్యతను చాటుకోవాలి శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా మన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు పోరాటం సాగిస్తాము.

ఈ సమావేశంలో తెలంగాణలంబాడి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ నాయక్, కోరిక జవహర్లాల్ నాయక్, బానోత్ విద్యాసాగర్ నాయక్, వి ఎన్ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ వసంత నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, తరం సోత్ అనసూయ, బానోత్ వెంకన్న నాయక్, సమ్మయ్య రాథోడ్, ధరం సూట్ జగ్రామ్ నాయక్, ధరావత్ రామచంద్ర నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, సిద్దు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, సుధాకర్ నాయక్, గోపి సింగ్ నాయక్, ధరావత్ బాలు నాయక్, భూక్య సారయ్య నాయక్, బానోత్ ఈరియా నాయక్, బోడ లచ్చు శ్రీజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె,మహబూబ్ అలీ కుమారుడు జన్మదినం సందర్భంగా ఉచిత హెల్మెట్ల పంపిణీ

**-కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ. గడ్డం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం రైతు బజార్ ఏరియాలో చికెన్ సెంటర్ నిర్వాహకుడు తన కుమారుడు సల్మాన్ జన్మదిన సందర్భంగా ఉచితంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రహమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ మాట్లాడుతూ మానవ శరీరం ప్రతి అవయవం ఎంతో ముఖ్యమైనప్పటికీ మాస్టర్ ఆఫ్ బాడీ అయిన తల ఎంతో ఎంతో విలువైనది అన్నారు. యాక్సిడెంట్లో చెయ్యి కాలు కోల్పోయిన మనిషి తన జీవనాన్ని గడపచ్చని తలై లేకపోతే మనిషి జీవనం మన కూడా కష్టం కాబట్టి మాస్టర్ ఆఫ్ బాడీ అయినా తలను కాపాడుకోవాలని అందుకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించడం ఎంతో అవసరమని, శిరస్త్రాణం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్, ఉమర్, రామ్ కుమార్, శాదిక్, జయ బేకరీ శంకర్, పుష్కళ్, కమల్, డైరెక్టర్ ప్రభు రాజ్,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రమాదకరంగా మారిన పంచాయతీ రాజ్ రోడ్లు

**-జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్**

భీమరం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6

భీమారం, కథలాపూర్ మండలాల నుండి జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు భీమారం నుండి కాచారం వరకు భీమారం నుండి వెంకట్రావుపేట్ వరకు వెంకట్రావుపేట్ నుండి జగిత్యాల్ వరకు వెళ్లే దారులు గుంతలుగా ఏర్పడి , రోడ్డు ఉపరితలం దెబ్బతిని, లోతైన గుంతలు ఏర్పడ్డాయి రోడ్లు.. దీనివల్ల వాహనదారులు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలలో నీరు చేరి, పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా





మారుతుంది. జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గం వ్యవసాయ పనుల సమయం కావడం వలన దాన్యం వేసుకుని వెళ్లే ట్రాక్టర్ లారీలు రోడ్డు వెంబడి వెళ్లాలనుకున్న ఇబ్బందిగా ఉంది అంటూ స్థానిక రైతులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయం అయితే వాహనదారులు ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు కాబట్టి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము..

# జీఎస్టీ పై మోడీ ప్రభుత్వం తీసుకున్నది సంచలన నిర్ణయం

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6:

భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ( జిఎస్టి ) రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ ,వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని , దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని , మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు , సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని , దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి, దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణ గా నిలవబోతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని , ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నిమజ్జనోత్సవాలు భేష్...

**-జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు**
**-శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు**
**-ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం**
**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6:
కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా కృతజతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.



# మల్లికార్జున నగర్ కాలనీలో మహా అన్నదాన కార్యక్రమం





పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక
రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, నవరాత్రి 11వ రోజు సాంప్రదాయంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి సుమారు 3,000 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని చెప్పారు. కాలనీ అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల కోసం శాశ్వత షెడ్ ఏర్పాటు చేసి, గత సంవత్సరం నుంచి ఆ షెడ్డులోనే వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ విట్టల్, అరుణ్ సింగ్, బలరాం, భద్రయ్య, కాశీనాథ్, వెంకటేష్, బ్రహ్మయ్య, బసవరాజ్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, సొసైటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్





**- సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంతొగరపల్లి ఉన్నత పాఠశాల లో మెగా వన మహోత్సవం లో మొక్కలు నాటిన కలెక్టర్ .**
**- పి ఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకోవాలి.**
**- పరీక్షలకు ముందే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి.**
**- పదవ తరగతి పరీక్షల్లో శాతం ఫలితాలు సాధించాలి.**

సంగారెడ్డి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలి

**- మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 6 ( తెలంగాణ పత్రిక)
ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ, మైన్స్ అండ్ జియాలజి,



టిజిఎండిసి, గ్రౌండ్ వాటర్, అటవీశాఖ, నీటిపారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తాయని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తమకు సంబంధించిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్, లావణ్య, శివయ్య, శ్రీనివాస్, బావ్ సింగ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో నేడు గణనాథుడి నిమజ్జనం సందడి చేయనున్న సింగర్ మధుప్రియ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో నందారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా నేడు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు గణనాథుడి నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. నిమజ్జనం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నిర్వాహకులు నందారం నరసింహ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వారు మరియు ఎన్ఎస్‌జి యువసేన సభ్యులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తాజా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తెలిపారు.



# గణేష్ గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)
గణేష్ నవరాత్రులు సందర్భంగా వేంసూరు మండలం, వెంకటాపురం గ్రామం లో శనివారం ఏర్పాటు చేసిన పూజా మరియు అన్నప్రాసద కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గ్రామస్తులు, కార్యకర్తలు నాయకులు భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు గడిపర్తి శ్రీను, జంగాల శ్రీనివాస్ రెడ్డి, కే వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, వెంకటాపురం గణపతి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులచే ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):
మండలంలోని నీర్మాల గ్రామ హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయులు నల్ల నిర్మల లక్ష్మీ లను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో హెడ్మాస్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ చాలా ఉన్నతమైన వ్యక్తిత్వం కలవాడన్నారు. ఉపాధ్యాయుడి నుంచి భారత ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎదిగిన రాధాకృష్ణన్ కు ఉపాధ్యాయ వృత్తి అంటే చాలా ఇష్టమన్నారు. ఆ వృత్తిలో తాము కొనసాగుతున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవం రోజు విద్యార్థుల తల్లిదండ్రులచే తాము సన్మానం పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లతో పాటు ఏ ఏ పీ సి చైర్మన్ చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ సుజన, ఏఎన్ఎం పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)
తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం, వేంసూరు రోడ్ లో నిర్వహిస్తున్నగణేష్ నవరాత్రులు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్



కుమార్ గ్రామస్తులు, భక్తులతో కలిసి పాల్గొని పూజ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, తాపీ వర్కర్స్ గణపతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఏపూరి చంటి

కల్లూరు, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక
కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన ఏపూరి చంటి (గణేష్) మువ్వా విజయబాబు జన్మదినం సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారికి ఒక పలక.. ఒక బలపం... ఒక పుస్తకం లో భాగంగా మన లక్ష్యం ఒక లక్ష పుస్తకాలు కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించమని 50 నోటుబుక్స్, 50 కలర్ పెన్సిల్ బాక్స్ లు, 50 పెన్నులు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి అందించారు. వీరి దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్, వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.





PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టు పెట్టే వారిపై కఠిన చర్యలు




కల్లూరు, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామంలో వినాయక నిమజ్జనాలు ఉన్నందున, శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా వాట్సాప్ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్ట్ చేసిన మత్తి గోపాలరావు పై కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కొరకు హామీ తీసుకున్నటకు తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ కల్లూరు ముందు హాజరు పరిచారు. తదుపరి ఎస్సై డి హరిత పండుగల సందర్భంగా కల్లూరు మండలంలో అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సోషల్ మీడియాలో కానీ ఇతర సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత రెచ్చగొట్టే పోస్ట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ఓటరు ముసాయిదా జాబితా విడుదల



సదాశివనగర్, సెప్టెంబర్6(తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది.గ్రామాల వారిగా ముసాయిదా ఓటరు జాబితాలను ఎంపీడీఓ సంతోష్ కుమార్ శనివారం విడుదల చేశారు.8 తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందన్నారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో 8న సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఓటరు ముసాయిదాల్లో ఎలాంటి పొరపాట్లు ఉంటే 8తేదీ లోపల వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రషీద్,జూనియర్ అసిస్టెంట్ శేషాచారి,దారియ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం



ముధోల్,06సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలం కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవా న్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు గీత జ్యో తి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృ ష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ మంచి తత్వవేత్తగా ఉపాధ్యాయులుగా ఎనలేని సేవలు చేశారన్నారు. దేశానికి రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఉపాధ్యాయ లో కానికి వన్నెతెచ్చినట్లు మహనీయుల ను పేర్కొన్నారు. దీంతో విద్యార్థినీల కు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టత ను తెలియజేశారు. అనంతరం వి ద్యార్థులు లఘునాటికను ప్రదర్శించి భక్తి గీతాలను పాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవంగా శాలు వాతో సన్మానించి మెమొంటాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత, అంజుమ్ పర్వీన్, నీరజ,షాయిదా పర్వీన్, కవిత, కొక్కుల గంగాధర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్జప్ల హనుమాన్ యూత్ విఘ్నేశ్వరుని లడ్డు దక్కించుకున్న మహేష్

టేక్మాల్ సెప్టెంబర్ 6: (తెలంగాణ పత్రిక)



నిర్జప్ల హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో ఈ సంవత్సరం గేరిగంటీ మహేష్, 17000 రూ,, లడ్డు దక్కించుకున్నాడు లడ్డు తమ సొంతం కావడంతో యూత్ ఆధ్వర్యంలో ఆనందోత్సవాలు నెలకొల్పాయి ప్రతి ఏడాది జరిగే ఈ లడ్డు వేలం పాటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు గణపతి లడ్డుని దక్కించుకోవడం శుభ ప్రదమై, సంపద, శాంతి, సుఖ: సంపదలు, లభిస్తాయని విశ్వాసం ఉంది ఈ నేపథ్యంలో పోటీపడిన పలువురు భక్తుల మధ్య చివరికి గెరిగంటి మహేష్ లడ్డును దక్కించుకున్నారు. లడ్డు ప్రసాదం దక్కించుకోవడం తమకు దైవానుగ్రహం అని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం కటాక్షమే ఈ విజయానికి కారణమని గేరిగంటి మహేష్ తెలిపారు ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలియజేశారు .

# దరగాని సోమక్క అనారోగ్యంతో మృతి

-బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఘన నివాళి

దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దరగాని రాములు తల్లి దరగాని సోమక్క (85) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. ఈ సందర్భంగా శనివారం కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమక్క మృత దేహానికి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన రాములు తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. సోమక్క మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ



ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా, మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్, మాజీ వార్డు సభ్యులు సులుగురి మహేష్, పాముకుంట్ల శ్రీనివాస్ జిట్టే కొమురయ్య, దొంతిక మహేష్, మైనాల బక్కాజీ, పడమటింటి కొమురయ్య, ఉడుత రాజ్ కుమార్, దరగాని కృష్ణ, జేరిపోతుల సాయిలు, చెన్నూరి నర్సింగారావు, పంతం సోమయ్య, పెద్ది రవీందర్, కాశబోయిన మల్లేష్, బాషిపాక రాములు, కత్తుల సుధాకర్, సుడిగెల మల్లేష్, పడమటింటి చిన్న బిక్షపతి, మాసంపల్లి మల్లాజీ, బండి కొండయ్య, కమ్మంపాటి శ్రీను, నరసప్ప, ప్రభాకర్, మేడబోయిన నరసయ్య, మైనాల కిష్టయ్య, వంగూరి వెంకన్న, రాసోటి వీరస్వామి, దరగానీ రాంనర్సయ్య, దరగాని మైసరావు, బనవారి వెంకన్న, ఇంగే యాదగిరి, పెద్ది అంజయ్య, దరగానీ దినేష్, దరగాని ధర్మాజీ, బాషిపాక నరసయ్య , కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లు సమయాను కూలంగా బస్సులను నడిపించాలి

వాంకిడి ,సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీమ్ జిల్లా కేంద్రం లో గల ఆసిఫాబాద్ డిపో నుండి రోజుకు వయా వాంకిడి రాజుర చంద్రపూర్ వరకు పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు కొనసాగి స్తుంటాయి. కాని ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సమయపాలన పాటించడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారని విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఇతర ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా వాంకిడి మండల కేంద్రానికి ఏ సమయంలో ఏ బస్సు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. వస్తే ఒకేసారి రెండు, మూడు బస్సులొస్తాయని, రాకపోతే బస్సుల కోసం నిరీక్షణ తప్పడం లేదని వాపోయారు. రాత్రి చంద్రపూర్ లో నైట్ హాల్ చేసిన బస్సు వయా రాజురా నుండి వాంకిడి కి ఉదయం ఏడు నుంచి




ఏడున్నర వరకు చేరుకోవాల్సిన ఆర్టీసీ బస్సు 8 నుంచి 8:30 వరకు చేరుకుంటుందని దాంతో ఉదయం పాఠశాలకు, కళాశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు, ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ఇతర ప్రయాణికులు సమయానికి గమ్య స్థానాలకు చేరుకోవడం కష్టంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు సమయపాలన పాటించక పోవడంతో చేసేదిలేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో వారు




పరిమితికి మించి ఎక్కించు కుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కుబిక్కుమని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారు. ఇకనైనా ఆసిఫాబాద్ డిపో ఆర్టీసీ సంబంధిత అధికారులు స్పందించి బస్సు డ్రైవర్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

# అన్నదానం,గణపతి కళ్యాణంలో పాల్గొన్న: జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్06 తెలంగాణ పత్రిక :

కంటోన్మెంట్ బోర్డు ఆరోవ వార్డు సీతారాంపురం శివ పంచాయత హనుమాన్ ఆలయం లో గణేష్ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని శనివారం అన్నదానం నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా యాదవ్,చారి, మనోహర్,ప్రశాంత్ తదితరులుపాల్గొన్నారు..

రాజధాని కో-ఆపరేటివ్ లో గణపతి కళ్యాణం ..

రాజధాని కో-ఆపరేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోగణేష్ మండపంలో గణపతి కళ్యాణం



నిర్వహించారు.ఈ కళ్యాణం మహోత్సవంలో జంపన ప్రతాప్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లోఅధ్యక్షుడు చెన్నకేశవులు,ఉపాధ్యక్షుడు జైహింద్ కుమార్,జనరల్ సెక్రెటరీ ప్రసాద్,కళ్యాణంలో



కూర్చున్నవారు సందేశ్ కుటుంబ సభ్యులు.. భారతి రెవెన్యూ ఎంక్లేవ్, హెచ్ ఏ ఎల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తరుముకున్నట్టు చేసినటువంటి తప్పులన్నీ BRS పార్టీవే కానీ ఆనాడు మీ పరిపాలన కాలంలో మీరు కట్టించిన బ్రిడ్జిలే

తెలంగాణ పత్రిక :

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు చవట జాజాల సురేందర్ గారు నిన్నటి ముఖ్యమంత్రి పర్యటన గురించి మాట్లాడుతుంటే గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తరుముకున్నట్టు చేసినటువంటి తప్పులన్నీ BRS పార్టీవే కానీ ఆనాడు మీ పరిపాలన కాలంలో మీరు కట్టించిన బ్రిడ్జిలే కూలిపోయాయి కానీ కాంగ్రెస్ పార్టీ కట్టించిన వందేళ్ల చరిత్ర కలిగిన ఏ ఒక్క బ్రిడ్జి కూడా కనీసం ఇప్పటికీ చెక్కుచెదరలేదు ఖబర్దార్. ఏ రోజు కూడా నీవు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గతంలో వరదలు వచ్చినప్పుడు నువ్వు ఎక్కడ తిరగలేదు ఇప్పుడేమో ముసలి కన్నీళ్లు కారుస్తున్నావు. కానీ మా ఎమ్మెల్యే మదన్మోహన్ గారు ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రతిరోజు ప్రజలకు అండగా ఉంటూ అందరికీ మనోధైర్యాన్ని ఇస్తూ తగిన సహాయం చేశారు.మరియు సీఎం గారిని మరియు రాష్ట్ర యంత్రాంగాన్ని ఎల్లారెడ్డి కాంసెన్సీ కి తీసుకొని



వచ్చారు.సురేందర్ దయచేసి రాజకీయ అవగాహన చేసుకుని మాట్లాడితే బాగుంటుంది అదేవిధంగా ముఖ్యమంత్రితో వచ్చిన మంత్రుల గురించి మాట్లాడుతూ ఉన్నాం ఇక్కడ ఉన్న కార్యక్రమాల్లో భాగంగా ఆ యొక్క శాఖలకు సంబంధించిన మంత్రులు మాత్రమే ముఖ్యమంత్రి గారితో రావడం అది ప్రోటోకాల్ కు విలువనిచ్చినట్టు అంతేకానీ మీ దద్దమ్మ అప్పటి ముఖ్యమంత్రి లాగా అన్ని తానై మోనార్క్ పాలన చేయట్లేదు మా ముఖ్యమంత్రి గారు ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం కాబట్టి సంబంధిత శాఖ మంత్రులు ముఖ్యమంత్రులతో సహా రావడం జరిగింది మళ్లీ ఒకసారి కాంగ్రెస్ పార్టీని గానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎలాంటి వ్యాఖ్యలు చేసిన గుణపాఠం తప్పదు గుర్తుపెట్టుకో ఎందుకంటే నువ్వు గెలిసిందే కాంగ్రెస్ పార్టీ పైన నిన్ను గెలిపించిందే కాంగ్రెస్ పార్టీ నీకు బీఫార్మ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ గుర్తు పైన నువ్వు గెలిచావు కాంగ్రెస్ పార్టీ ఈ విషయం గుర్తుపెట్టుకొని ఉంటే బాగుంటుంది ఖబర్దార్ సురేందర్

# “ఉత్తమ విద్యార్థులుగా తీర్చదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకం!

-ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్.

-మండల ప్రధాన కార్యదర్శి:విజయ్ కుమార్.

సదాశివనగర్, సెప్టెంబర్6(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండాలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్,అజయ్ లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ముఖ్యఅతిథి



హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తయారు చేసేది గురువులేనని అన్నారు.అలాంటి గురువుల సేవలను గుర్తించి,గౌరవించాలనే ఉద్దేశ్యంతో మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు.కేవలం చిన్నపిల్లలు మాత్రమే వారి గురువులని గుర్తుంచుకోవడం కాదు. ప్రముఖులు,రాజకీయ వేత్తలు,సెలబ్రిటీలు సైతం వారి గురువులని గుర్తుంచుకుని మరి ఆ నాటి జ్ఞాపకాలని నెమరువేసుకుంటారని అన్నారు.ఎంత పెద్ద కొడుకైనా తల్లికి చిన్నపిల్లాడిలానే అనిపించినట్టు తాను ఎంత ఎత్తు ఎదిగినా సరే గురువు గారి చేత మరోసారి బెత్తం దెబ్బలు తినాలని చాలామంది ఆరాటపడతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ పాపిరెడ్డి,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శంకర్ నాయక్,కామారెడ్డి టౌన్ ఏఐపీ జనరల్ సెక్రటరీ రమేష్,మండల సలహాదారుడు ప్రేమ్ కుమార్,మాజీ ఎంపీటీసీ సర్దార్ నాయక్,గంగారాంనాయక్,చంద్రునాయక్,సరిచంద్,సురేందర్,బలిరామ్,రాము,అంగన్వాడీ టీచర్లు జ్యోతి,కవిత తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
ఆదివారం,
సెప్టెంబర్ 07 2025
కరీంనగర్


# కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక



యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్ధాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ ఝు కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుద పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమౌళి కేశెట్టి సదానందంఐ ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఓదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 06,(తెలంగాణ పత్రిక)






లక్షెట్టిపేట మున్సిపల్ ఏరియా లోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గ్రుహాల్లో ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు,దోమలు ప్రభలకుండా జాతీయకీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత గారి ఆదేశాల మేరకు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నాడు అన్ని హాస్టల్స్ లో అల్ఫాసైఫర్ మైత్రిన్ అనే దోమల మందును పిచికారీ చేసినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సీజన్ లో మొదటి రౌండ్ వేసిన 45 రోజుల తర్వాత ఈరోజు తిరిగి రెండవ రౌండ్ లో దోమల మందును పిచికారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్ఈఓ లక్ష్మణ్ స్వామి హెల్త్ అసిస్టెంట్ లు ఇసాక్,గఫూర్ ,ఏఎన్ఎం లు సారా జ్యోతి, చిలుకమ్మ , కాంట్రాక్టర్ మొండయ్య , ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు చేకూరాలి

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 3 వ డివిజన్ “శిల్పా ప్యారడైజ్ పార్క్” లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, విజయం, సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సంబశివా రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి,మేకల మధుసూదన్ సంక్షేమ సంఘం నాయకులు ఏవీ.రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రదీప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, లలితా రెడ్డి, శ్రీకృష్ణ, అంజలి, శివా రెడ్డి, మహేష్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయానికి ప్రతీక వినాయక చవితి నవరాత్రి వేడుకలు

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:



జీడిమెట్ల డివిజన్ పరిధి వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక శోభాయాత్రకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను గెలుచుకున్న కాలే గణేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**-పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు**

మంచాల సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక ):-



మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సీఐ మధు,ఎస్సై నాగేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్,ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాషయ్య,గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,సిపిఎం పార్టీ నాయకులు మార బుగ్గరాములు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పున్నం రాము,చిందం జంగయ్య,మొర్రి ఐలయ్య,చండీశ్వర్,యూత్ అధ్యక్షులు చెరుకు శేఖర్,కులపెద్దలు యూత్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత వారం రోజులుగా తెలంగాణలో భారీ వర్షాలు కురవడంతో వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో ఇల్లు కూలిపోవడం జరిగింది

తెలంగాణ పత్రిక. బోధన్ సెప్టెంబర్. 6



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ ములో ఒక చిన్న రేకుల షెడ్డు లో నివాసం ఉంటున్న ఇద్దరూ హ్యాండీక్యాప్డ్ మహిళలు నాగమణి కనకదుర్గ బెల్లర్ గ్రామపంచాయతీలో నివాసముంటున్నారు గత వారం రోజులుగా భారీగా కురిసినవర్షాలకు మరి ఇంట్లోకి నీరు రావడం బెల్లాల్ గ్రామపంచాయతీ సెక్రటరీ గారు వెళ్లి సందర్శించి వారికి వేరే చోట సీత. అనే మహిళా ఇంట్లో నివాసం ఉంచారు అయితే ప్రస్తుతం రెండు రోజుల క్రితం నుండి వర్షాలు పడం లేవు కావున వాళ్ళిద్దరు మహిళలు హ్యాండీక్యాప్డ్ తమరు ఉంటున్న ఇంట్లోకి వచ్చారు ఆ ఇంట్లో వచ్చి పడుకుందామంటే ఇల్లు మొత్తం పచ్చిగా ఉంది మరియు రాత్రి సమయంలో పాములు రావడం తో ఆ మహిళలు భయాందోళనకు గురవుతున్నారు దయచేసి పై అధికారులు స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని మరియు బోధన్ ఎమ్మార్వో సబ్ కలెక్టర్ గారికి తమరి బాధను విన్నవించుకుంటున్నారు అయ్యా మాకు ఒకరికి వీల్ చైర్ ఉంది మరొక వీల్ చైర్ కూడా ఇవ్వగలరని మేమిద్దరం హ్యాండీక్యాప్డ్ కాబట్టి తక్షణమే మాకు న్యాయం చేయాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నిమజ్జనోత్సవం ను పరివేక్షించిన హైడ్రా

**-కమిషనర్ ఏవీ రంగనాథ్**




సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్06 తెలంగాణ పత్రిక :

నగరంలో శనివారం జరిగిన గణపతి నిమజ్జనోత్సవంలో హైడ్రా భాగస్వామ్యం అయ్యింది. హుస్సేన్ సాగర్ వద్ద జరుగుతున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యవేక్షించారు. హుస్సేన్ సాగర్ వద్ద ఏర్పాటు చేసిన హైడ్రా కంట్రోల్ రూమ్ నుంచి నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం నేరుగా ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. హైడ్రా అడిషనల్ కమిషనర్ ఎన్ అశోక్ కుమార్, హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య తో పాటు హైడ్రా డిఆర్ఎఫ్ అధికారులు జయప్రకాష్,యజ్ఞ నారాయణ,గౌతం,మోహన్ తో పాటు డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాగర్లో బోటులో తిరుగుతూ హైడ్రా సిబ్బంది గస్తీ కాస్తున్నారు..

# వేములవాడలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం

వేములవాడ, సెప్టెంబర్, 06, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో మంత్రి అడ్లూరి లక్ష్మణుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు మంత్రిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తేనెటి విందు స్వీకరించి, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్,రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్, నాయకులు కూరగాయల కొమురయ్య, సోయినేని కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ డబ్బులు వెంటనే చెల్లించండి

**-ముస్తఫానగర్ మాజీ వార్డు మెంబర్ బండ రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామస్తులు ఉపాధి హామీ పనిని చేసి నాలుగు నెలలు గడిచిన డబ్బుల రాక పోవడంపై ఆందోళన చెందుతున్నారు అనంతరం వారు మాట్లాడుతూ మా నిరుపేద కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉపాధి పని చేసి నాలుగు నెలలు గడిచిన మాకు డబ్బులు చెల్లించకపోవడంతో రానున్న బతుకమ్మ దసరా పండగలను ఇలా చేసుకోవాలి అంటూ ప్రశ్నిస్తూ ఒక్కొక్కరికి దాదాపు 15 నుంచి 20వేల వరకు రావాల్సి ఉంటుందని తెలిపారు మా గ్రామముతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి పని చేసిన కూలీలు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి మా కూలీల డబ్బులను వచ్చేలా చూడాలని లేనిచో రానున్న రోజులలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎత్తున ధర్నా చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు సభ్యులు బండ రమేష్, శివంది మల్లయ్య, శివంది స్వామి, రాపల్లి మల్లవ్వ, శేరిపల్లి ఎల్లవ్వ, సివంది పద్మ, శేరిపల్లి బాలరాజువ్వ, శివంది రాజవ్వ, శివంది స్వామి,శేరి పెల్లి కవిత,తదితరులు ఉన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్ సీతాలక్ష్మి దర్శనం, ప్రత్యేక పూజలు

వేములవాడ, సెప్టెంబర్, 06 తెలంగాణ పత్రిక.



రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్, ఐఏఎస్ అధికారి సీతాలక్ష్మి, వేములవాడ రాజన్న ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) రమాదేవి సీతాలక్ష్మికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. సీతాలక్ష్మితో పాటు ప్రోటోకాల్ సహాయక నిర్వహణ అధికారి జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగురు నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఎరువులను అధిక రేట్లకు అమ్మిన వారిపై చర్య తీసుకోవాలి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 6.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల దుకాణం వారు యూరియాను అధిక రేట్లకు ఇస్తున్నారని విషయం తెలుసుకొని మండల ఏవో దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడడం జరిగింది. అలాంటివి ఏమన్నా ఉంటే తక్షణమే చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కృష్ణ, తానేష, శ్రీనివాస్, నరసింహ, రాములు, పద్మా రెడ్డి, రామ నర్సు, ఆనందు, నాగరాజు, లింగస్వామి, దయాకర్, సైదులు రెడ్డి, హరికృష్ణ , మరియు రైతులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## డైరీ ఫామ్ రోడ్డుపై రెండు కార్లు టక్కర్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్06 తెలంగాణ పత్రిక :





బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డైరీ ఫామ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ రోడ్డుపై అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఒకదాని కొకటి ఢీ కొట్టుకున్నాయి, దీంతో కారులో నజ్జు నజ్జు అయ్యాయి. విషయం తెలుసుకున్న బోయిన్ పల్లి పోలీసులు సంఘటన స్థానానికి చేరుకొని గాయలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం కారులో మద్యం బాటిల్లో ఉన్నట్టు గుర్తించారు. దీని పై బోయిన్ పల్లి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు..

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పసుమర్తి



కల్లూరు, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దామాల రాజు, నోటి కృష్ణారెడ్డి,ఆర్యవైశ్య సంఘం పెద్దలు యువ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం నూతన ఈవో రమాదేవి కి రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సన్మానం



వేములవాడ, సెప్టెంబర్, 06, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) రమాదేవి తమ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ సిబ్బంది అందరూ పాల్గొని, నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదరికాన్ని తరిమికొట్టే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉంది







**- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,**

శమధ్యతరగతి కుటుంబాల పెద్దరికాన్ని తరిమికొట్టే శక్తి ఒక్క చదువుకి మాత్రమే వుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చగలిగే శక్తి కేవలం ఒక్క చదువుకి మాత్రమే వుంది అన్నారు. చదువుని స్థిరాస్తిగా భావించిన ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత స్థానాలని అధిరోహిస్తారు అన్నారు. 22 సంవత్సరాలు తలదించుకొని కష్టపడి బతికితే, తరువాత 70 సంవత్సరాలు తలెత్తుకొని బతుకు వచ్చు అది కేవలం చదువుతో మాత్రమే సాధ్యం అన్నారు. నాకు ఒక ఫోబియా ఉంది ఏదైతే రాదని అంటారో అది చేసి చూపిస్తా, అది చేసిందాకా నా కళ్ళ నిండా నిద్రపోను అన్నారు. చదువుకి ఉండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదు, మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు మాత్రమే అన్నారు. ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యక్తిగతంగా మేము విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం, వాటిని మీరు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థానంలో మీరు ఉండాలి అన్నారు. మీ చదువు మీ ఇంటి తో పాటు గ్రామం రాష్ట్రం దేశాన్ని మంచి పేరు తేవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. అది చదువుతో కూడిన క్రమశిక్షణ ఉంటే మాత్రమే సాధ్యం. చదువు అంటే మార్కులు మాత్రమే కాదు, చదివిన ప్రతి పాయింట్లో సబ్జెక్ట్ నేర్చుకొని, నేర్చుకున్న సబ్జెక్ట్ ని అమల్లో ఉంచడమే నిజమైన జ్ఞానం అన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఇదే ప్లేస్ కి మీరందరూ చీఫ్ గెస్ట్ గా రావాలనేది నా కోరిక అన్నారు. ఇక్కడ ఉన్న పిల్లలందరూ ఎంతో మంచి మెచ్యూరిటీ గా ఉన్నారు మీరు ఉన్నతమైన స్థానాల్లో ఉంటారని నేను బలంగా విశ్వసిస్తున్న అన్నారు. ఇక్కడ కొంతమంది తల్లిదండ్రులేని పిల్లలు, సింగిల్ పేరెంటు ఉన్న పిల్లలు వాళ్ళ ఆవేదన వెళ్లబుచ్చారు, వారికి నేను ఒక మాట మీకు ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక తల్లిలాగా ఎప్పుడూ ఉంటానని మాట ఇస్తున్న, నీకు ఏ కష్టం వచ్చినా ఈ అమ్మను కలవండి మీ కష్టాన్ని తప్పక నేను నెరవేరుస్తా అన్నారు. మీరు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటే భౌతికంగా మీ తల్లిదండ్రు లేకపోయినా వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలి అంటే దానికి మీరు ఒక స్థాయిలో ఉండటమే అన్నారు. మనిషికి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు చెయ్యాలి అనే సంకల్పం మనకుంటే సృష్టి అంతా మనకు సహకరిస్తుంది అన్నారు. నేను గాని దయానంద్ గాని ఒక పేద కుటుంబంలో పుట్టి ఈనాడు ఈ స్థాయికి ఎదిగాము అని అంటే అది కేవలం నిబద్ధతతో కూడిన క్రమశిక్షణ పట్టుదల మాత్రమే అన్నారు. మహిళలు ఏమీ చేయలేరు అనే పదాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి డిక్షనరీ లోనే ఆ పదం లేకుండా చేశా అన్నారు. ఒక మహిళ తలుచుకుంటే ఏదైనా చేస్తది అనేది ఈ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నేను నిరూపించా అన్నారు. ఒక మహిళవి నువ్వేం చేస్తావని నన్ను అవమానించి బాధపెట్టిన వారు నేడు నా అపాయింట్మెంట్ కోసం రోజులు తర ఎదురుచూస్తున్నారు అన్నారు. ఇలాంటి కసి మీ అందరిలో కూడా రావాలి ఏది రాదు అంటారో అది చేసి చూపెట్టాలి సమాజానికి అప్పుడే మనకు నిజమైన గుర్తింపు ఉంటుంది అన్నారు. నలుగురు ముందు నుంచోని మాట్లాడలేని నేను,పట్టు వదలకుండా నిరంతర కృషితో సాయుధ పోరాటంలో ఈనాడు రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం నాకు వచ్చింది అన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యే ఏం చేస్తదని ఎదిరించిన వాళ్ళు ఈరోజు రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో నేను చేసే అభివృద్ధి చూసి ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునే పరిస్థితిలో ఉన్నారు అన్నారు. ఇదే కదా ఎదుగుదల అంటే ఇలా మీరందరూ ఎదగాలి అన్నారు. విద్యార్థి దశలో మన మీద అనుకుంటే అది తప్పకుండా అవుతాం. ఆ దమ్ము విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉంటుంది అన్నారు. నా పదో తరగతి హిందీలో 56 మార్కులు వచ్చాయి, ఎందుకు నాకు హిందీ రాదు అని పట్టుదలతో ఇంటర్మీడియట్లో సాంస్క్రిట్ కాకుండా హిందీ తీసుకొని మంచి మార్కులు సాధించ అన్నారు. అలాగే మీరందరూ కూడా ఎప్పుడూ ఎక్కడా రాదు అనే భావన పెట్టుకోవద్దు అన్నారు. నేను ఈరోజుకి కూడా చదువుకుంటూనే ఉంటాను, డాక్టర్ అంటేనే నిరంతర విద్యార్థి, మా కుటుంబం లో 25 మంది డాక్టర్స్ వున్నారు దానికి కారణం కాని ఆశయం కానీ మా అత్తగారే 24 గంటలు సర్వీస్ చేసే హాస్పటల్ మాది, మీరు కూడా నిరంతర విద్యార్థులు లాగా ఉండే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలి అన్నారు. మీరు మంచి స్థానంలో ఉంటే మీ తల్లిదండ్రులతో సమానంగా సంతోషించే వ్యక్తులకు మీ గురువులు అన్నారు. అలాంటి గురువులు మిమ్మల్ని ఒక దెబ్బ కొట్టిన తిట్టినా అది మీ మంచి భవిష్యత్తు కోసమే తప్ప మీ మీద కోపంతో కాదని మీరు గ్రహించాలి, అలా గ్రహించిన తల్లిదండ్రులు విద్యార్థులు మంచి స్థానంలో ఉంటారు అన్నారు. వారి పిల్లలతో మాట్లాడుకునే టైం కూడా లేకుండా, మీ భవిష్యత్తు కోసం ఆరాటపడే వాళ్లే గురువులు, అలాంటి గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది, ప్రతి తల్లిదండ్రులు కూడా గురువుల కష్టాన్ని గుర్తించాలి అన్నారు. ఈరోజు మేము చదువుకొని డాక్టర్లు అయ్యి ప్రజలకు సేవ చేసాం కాబట్టే, ఆ సేవను గుర్తించిన మీ తల్లిదండ్రులు అందరు మాకు అవకాశాన్ని ఇచ్చారు, మాకు ఈ అవకాశం చదువు ద్వారానే వచ్చిందని ధైర్యంగా చెప్పగలిగే స్థితి ఈనాడు మాకు ఉంది అన్నారు. చెడు వ్యసనాలకి దూరంగా ఉండండి, మనీషి బతికుండగానే చంపేసేది చెడు వ్యసనాలు, చెడుకి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారు అన్నారు. మనకు ఒక స్థాయి వచ్చేవరకు సెల్ ఫోన్ వాడొద్దు, విద్యార్థి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేది సెల్ఫోనే, మంచికి మాత్రమే వాడాలి దేన్నైనా అన్నారు. ఏదైనా మనమే చేయగలము మనమే చేస్తాము, మనమే చేస్తున్నాము అనేది సమాజంలో నిరూపించాలి అన్నారు. ప్రతి ఒక్కరు కూడా వరల్డ్ ఫేమస్ అని భావించి ఆ విధంగానే మన ప్రవర్తన కానీ ప్రణాళిక గాని ఉండాలి అన్నారు. మీరందరూ మంచి స్థానంలో ఉండాలని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి మాకు ఈ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో మీ అందరి సేవలు ఈ ఈ దేశానికే ఉపయోగపడాలని, మీకు ఏ అవసరం వచ్చినా మీ తల్లిదండ్రులు లాగా మేము ఎప్పుడూ వెన్న అంటూ ఉంటామని మీకు మాటిస్తూ మీ అందరికీ ఆల్ ది బెస్ట్ మీ అమ్మ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ టీం,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు సామాన్యుడికి లబ్ది

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 6.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.రైతులకు, పేదలకు, మహిళలకు ఉపయోగపడే వస్తువుల పైన జీఎస్టీ (వస్తు పన్ను) తగ్గింపుకు హర్షిస్తూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బో ళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుదర్శన్ మాట్లాడుతూ గౌరవ నరేంద్ర మోడీ గారు పాలనపరంగా పేద ప్రజలకు వారి స్థితిగతులకు అనుగుణంగా పరిపాలన సాగించడం ఈ దేశ ఆర్థిక పురోగతికి నిదర్శనం. రైతులు, విద్యార్థులు, గృహ ఉపకరణాలు , మహిళలు వాడే కుట్టుమిషన్లు, యంత్రాల పైన పన్ను తగ్గించి వారు ఆర్థికంగా ఎదుగుటకు ఈ తగ్గించిన పన్ను చాలా వాళ్ళ ఎదుగుదలకు , మరియు వాళ్ళ జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. ఇటీవల ఎరుకల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన అరూరు గ్రామానికి చెందిన బోధుగుల భాగ్యమ్మ గారిని మండల శాఖ నుండి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్స్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్, మండల నాయకులు రావుల పద్మా రెడ్డి , ఆవుల శీను,లోడే లింగస్వామి , గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, కొత్త రామ చంద్రం, మాటూరు పెద్ద కిట్టు, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, జనార్దన్ రెడ్డి, వేనురెడ్డి, రామకృష్ణ, లాలయ్య, లింగస్వామి, రమేష్, సైదులు రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శివాంష్ జన్మదిన వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్, 06, తెలంగాణ పత్రిక.



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,సీనియర్ జర్నలిస్టు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత వొడ్యాల వేణు -హరిత దంపతుల కుమారుడు చిరంజీవి వొడ్యాల శివాంష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచి వేములవాడ శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి కృపా కటాక్షాలతో విద్యాభివృద్ధిలో రాణించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఖ్యాతి గడించాలని ఆకాంక్షించి, చిరంజీవి శివాంష్ కు ఆశీస్సులు అందించారు. అనంతరం ట్రస్ట్ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సేవా కార్య క్రమాల్లో భాగంగా అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్,ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు,గొండ ప్రసాద్, సగ్గు రాహుల్,దురిశేటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సామాన్య మధ్యతరగతి ప్రజలకు, రైతులకు మోదీ దసరా, దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు

-ఇకనుంచి జీఎస్టీలో రెండే స్లాబ్లులు 5% , 18 % శాతం

-సామాన్యుల జీవన ప్రమాణాలపై మోదీ ముందు చూపు హుస్నాబాద్

తెలంగాణ పత్రిక.06

ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్రానికి పాలాభిషేకం చేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు..

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత ప్రభుత్వం జీఎస్టీ పన్నులపై భారీగా తగ్గింపు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్లో భారత ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి రైతులకు ఊరట కలిగించే విధంగా పన్ను సంస్కరణలపై కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం దసరా, దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసి ఉపసమనం కలిగించడం శుభసూచకమని హర్షం వ్యక్తం చేశారు. గతంలో జీఎస్టీ పన్ను విధానంలో నాలుగు స్లాబ్లు ఉండేవి, కానీ ఇప్పుడు నాలుగు స్లాబ్ లను కుదించి 2 స్లాబ్స్ గా మార్చి 5% మరియు 18 % పన్ను విధానాన్ని తీసుకువచ్చారు. ఈ నెల 21 నుంచి కొత్త స్లాబ్ విధానాలు అమలులోకి వస్తాయని తెలియజేశారు.





నిత్యావసరాలు హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్ ఫేస్ట్, టూత్ బ్రష్, తదితర వస్తువులపై 5 శాతం పన్ను తగ్గించారు. ఫుడ్ ఐటమ్స్ వెన్న, నెయ్యి, పరోటా, బెకరీ ఉత్పత్తులు, సాలాడ్స్, ఇతర ఫుడ్ ఐటమ్స్ పై 5 శాతం పన్ను తగ్గించారు. ఆరోగ్యానికి సంబంధించి ఆరోగ్య భీమా, వ్యక్తిగత భీమా, జీవితా భీమా పాలసీలు 0% పన్ను తగ్గించారు. వ్యవసాయ రంగ పరికరాలు ట్రాక్టర్లు , బయో పెస్టిసైడ్స్, డ్రిప్ పైపులు, స్పింకర్లు, జీఎస్టీ 5% తగ్గింపు చేశారని తెలిపారు. ఎలక్ట్రానిక్, టీవీలు, లాప్ టాప్స్ పై 5 % శాతం పన్ను తగ్గించారని చెప్పారు. ఇలా అన్ని వస్తువులు, తినుబండారాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఇకా నుంచి 5 %శాతం, 18 %. శాతం పన్నులు మాత్రమే ఉంటాయని దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సితారమన్ గారు అన్ని వర్గాల ప్రజలకు దసరా దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు భోనంజా అందించారని హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు మేలు చేసి, వారి జీవన ప్రమాణాలో మార్పులు తీసుకువచ్చి, అభివృద్ధి పథంలో నడపటమే భారత ప్రధానమంత్రి మోదీ గారి లక్ష్యమని పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి మోదీ గారి నినాదం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి, మన దేశ వ్యాపారస్తులకు బాసటగా నిలువలని వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య,అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, సీనియర్ నాయకులు బొనగిరి రవి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవత్ శారద, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, నాయకులు చిలుపూరి రాజేష్, కోయ్యడ రాంచంద్రం, సూగుర్తి నాగేశ్వర్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చేందుకు కృషి

-మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య

దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పుల మండలంలో యూరియా కొరతను తీర్చేందుకు కృషి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య అన్నారు. మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ శనివారం ఒక్కరోజు మండలంలోని దేవ రుప్పులతోపాటు సింగరాజు పల్లి, కోలుకొండ, ధర్మపురం గ్రామాలలో ఆగ్రోస్ సేవా కేంద్రాల వద్ద 10 టన్నుల చొప్పున 40 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్టు ఆమె వెల్లడించారు. గత పది రోజుల క్రితం ఉన్న కొరత ఇప్పుడు లేదని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని



ఆమె కోరారు. యూరియా ఇకముందు దొరుకుతుందో లేదో అని రైతులు ఆగ్రోస్ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతూ, చెప్పులను లైన్లో పెడుతున్నారన్నారు. కొంతమంది రైతులు మొదటి దఫా యూరియాను పొలంలో చల్లాక కూడా, ఇక లభిస్తుందో లేదో అని భయంతో రెండవ దఫా యూరియాను చల్లుకునేందుకు వస్తున్నారన్నారు. ప్రతిరోజు మండలానికి యూరియా వస్తుందని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాము చూస్తున్నామని అన్నారు. అవసరమున్నవారే యూరియా కోసం రావాలని, ఎప్పుడో చల్లేందుకు ఇప్పుడు రానవసరం లేదని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఎరువుల షాపుల్లో యూరియాను అందుబాటులో ఉంచే విధంగా కృషి చేస్తామన్నారు. ఈనెల 7న ఆదివారం కూడా సింగరాజు పల్లి, కోలుకొండ, దేవరుప్పుల కేంద్రాలకు యూరియా వస్తోందని ఆమె వివరించారు. అవసరమున్న రైతులు మాత్రమే వెళ్లి తీసుకోవాలని ఆమె కోరారు.

# నాగారం గ్రామం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక. 06

హుస్నాబాద్ మండలం నాగారం గ్రామం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను మారుస్తున్న గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు హుస్నాబాద్ ప్రాంత రైతులు ఇబ్బందులు పంట్టించుకోవడం లేదు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే గా గెలిపించి రాజకీయ జీవితాన్ని ఇచ్చిన హుస్నాబాద్ ప్రాంతన్ని మరిచిపోతునట్లు కనబడుతుంది. బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి హుస్నాబాద్ ప్రాంత ప్రజలు నమ్మి ఓట్లు వేసి ఎమ్మెల్యే గా గెలిపించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రోజు రోజుకు హుస్నాబాద్ ప్రాంతన్ని మర్చిపోతునట్లు కనపడుతుంది రాష్ట్ర మంత్రి పదవిలో ఉండి ఎంత బీజగా ఉన్న రాత్రి పగల్లో ఎప్పుడు సమయం దొరికిన హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి కష్ట సుఖల్లో ఉండాలి కానీ గౌరవ మంత్రి వారం కో పది రోజులోకో మాత్రమే అధికార పర్యటనలకు వచ్చి పోతునట్లు కనపడుతుంది దానివలన ప్రజలకు ఎ కష్టం వచ్చిన అధికార పార్టీ లోని రెండవ శ్రేణి నాయకులు కలిసి చెప్పుకోవాల్సి వస్తుంది గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో హుస్నాబాద్ ప్రాంతన్ని అభివృద్ధి చేస్తాను



హుస్నాబాద్ ను హైదరాబాద్ రాష్ట్ర స్థాయిలోనే పేరును నిలపెట్టుతాను అని మాట ఇచ్చినారు హుస్నాబాద్ ప్రజలకు అందుబాటులో వుండి ప్రజా సేవ చేస్తాను అని గొప్పలు చెప్పుకున్న పొన్నం ప్రభాకర్ ఆ మాటలను నిలుపుకునే విధంగా లేనట్లు కనబడుతుంది కరీంనగర్ ప్రజల ఎమ్మెలే గా పని చేయడానికి అవకాశం ఇవ్వలేక పోయినా మీ మాటలు నమ్మి హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించి కుర్చీ లో కూర్చ%శీ%డ పెట్టినారు ఇక్కడి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని తోనే రాష్ట్ర మంత్రి వర్గం లో పనిచేస్తున్నారు మంత్రి పదవిలో ఏంత బిజీగా ఉన్న హుస్నాబాద్ ప్రాంత ప్రజల కోసం రాత్రి పగలు పనిచేసి ప్రజల కష్ట సుఖల్లో నిలిచి ప్రజలకు ఇచ్చిన మాటను నిలపెట్టుకోవాలి హుస్నాబాద్ ప్రాంత రైతులు దాదాపు నెల రోజుల పాటుగా యూరియా కోసం కష్టాలు పడుతుంటే కనీసం పట్టించుకునే పరిస్థితి కనపడటలేదు అదేవిధంగా కొత్తగా ఆభివృద్ధి పనులు కోసం చేసిన శంకుస్థాపన లు శిలాపలుకే పరిమితం అయినట్టు కనబడుతుంది ఈ మధ్యలో కాలం లో కురిసిన వర్షాలకు కొన్ని రోడ్లు అన్ని ధ్వంసం అయిపోయినాయి సిద్దిపేట ను%శీ%డి హుస్నాబాద్ వరకు ఎన్ హెచ్ పనులు పూర్తి కాలేదు పేదోడు ఇల్లు కట్టుకుందాం అనుకుంటే ఇసుక బంగారం ధర పెరుగుతున్నట్టు పెరుగుతుంది ఒక ట్రాక్టర్ ట్రిప్ కు ఆరు ఏడు వేలు రూపాయల వరకు పెరిగినాది అక్కన్న పేట్ మండలానికి దూరం లో ఆరు గ్రామాలు హుస్నాబాద్ మండలం లో ఇంకా విలీనం కాలేదు హుస్నాబాద్ ప్రాంత ప్రజల కళ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలకు వస్తుంది కానీ ప్రాజెక్టు పనులు పూర్తి అయి రైతులకు సాగు నీరు అందించాల్సిన అవసరం ఉండే కానీ ఆ పనులకు ఇంకా భూ సేకరణ కాలేదు కనీసం ఇప్పటికైనా మంత్రి పట్టించుకోని హుస్నాబాద్ ప్రాంత ప్రజల కష్టాలు పట్టించు కోని ప్రజల సమస్యలు తీర్చాలని కోరుతున్నాము ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి నాయకులు భూక్యా రాజు నాయక్ జెరిపోతుల లక్ష్మణ్ గడ్డి రవీందర్ పాల్గొన్నారు..

# బేటీ బచావో బేటీ పడావో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక .సెప్టెంబర్ 6.



బోధన్ పట్టణంలోని జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, (DHEW).మహిళా సాధికారత కేంద్ర పరిధిలో బోధన్ లోని షక్కర్ నగర్ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినిలకు బేటీ బచావో బేటీ పడావో, ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి హెచ్ ఈ డబ్ల్యు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న గారు మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో%- PCPNDT/MTP చట్టాలపై లింగ నివక్షత పైన జనన సమయంలో లింగ నిష్పత్తి సమీక్ష అంశాల పైన అదేవిధంగా బాలికలకు మహిళలకు న్యాయ సహాయం లీగలేడు క్లినిక్ ఏర్పాట్ల గురించి వివరణ, డి వి యాక్ట్, POSH యాక్ట్, డౌరీ ప్రొహిబిషన్ యాక్ట, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ఐటిపిఏ వంటి చట్టాల పైన సామర్థ్య నిర్వహణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ పద్మ సింగ్ మాట్లాడుతూ మహిళా సాధికారత, న్యాయ అవగాహన, ఆరోగ్యం, మరియు లింగ సమానత్వంపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయబడుతుందాని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మాట్లాడుతూ మహిళా కేంద్రిత పథకాలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మరియు మహిళల హన్నాగ్రేసి మహిళల సాధికారత, హక్కుల రక్షణ, చట్టాలపై అవగాహన పెంపొందించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మరియు సమాజంలో సురక్షిత వాతావరణాన్ని ఏర్పరచడం సమాజంలో చాలా అవసరమని తెలియజేశారు ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి హన్నా గ్రేస్, పారా లీగల్ వాలంటరీ శ్రీమతి పద్మ సింగ్ .ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి ఆసియా,పాఠశాల ఉపాధ్యాయునీలు, అంగన్వాడీ టీచర్స్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదన్నారు. భవిష్యత్తు తరాలను నిర్మించే వారే ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, మౌనిక, రేణుకలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# రామచంద్రారెడ్డి నగర్ గణనాథుడి లడ్డూ వేలం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం నిమర్జన కార్యక్రమంలో ఘనంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో విశాల్ రెడ్డి రూ.3,60,000లకు లడ్డూను గెలుచుకోగా, శ్రీనివాస్ రెడ్డి గారి సతీమణి వనజ గారు రూ.2,60,000లకు లడ్డూను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ లడ్డూ గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి, తిరుమల గౌడ్, చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సమస్త భక్త మహాశయులకి మండల ప్రజలకి గ్రామస్తులకి తెలియజేయునది ఏమనగా

-తేదీ 07 -9-2025 ఆదివారం చంద్రగ్రహణం సంభవించుచున్నందున

తెలంగాణ పత్రిక. 06

శ్రీ కోటేశ్వర స్వామి ఆలయం లో ప్రాత కాల పూజలు మహా నివేదన, అనంతరం, మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయం. మూసివేసి తిరిగి 08-9-2025 సోమవారం రోజున ఉదయం 5 గంటలకి అన్ని దేవాలయాలు తీసి సంప్రోక్షణ గ్రహణ శాంతి హోమం అభిషేకం అనంతరం ఉదయం 6:30 గంటలకి యధావిధిగా జరిగే అర్చనలు, అభిషేకాలు, ప్రాతకాల పూజలు,నివేదనలు, యధా విధిగా జరుపబడును. కావున తగు సమాచారార్థం తమ అందరికీ తెలియపరచనైనాది. కార్యనిర్వాహణ అధికారి, పూదరి రమేష్ శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోటిలింగాల

# కొర్రా నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)





రోడ్డు ప్రమాదం లో మరణించిన కొర్రా నవీన్ కుటుంబ సభ్యులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరామర్శించారు. సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు బంధువు తొట్టి పంపు గ్రామం కు చెందిన కోర్రా వెంకటేష్ కుమారుడు కోర్రా నవీన్ శుక్రవారం రాత్రి బుగ్గపాడు గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి పార్థివదేహం ను సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, దోమ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

సంగారెడ్డి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....





రాయికోడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు, అంగన్వాడీ సిబ్బందికి శనివారం కర్చ ల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి ఉపాద్యాయ దినోత్సవం ను పురస్కరించుకుని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయు వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజం లో అన్ని రంగాలను నిర్మించేది ఉపాద్యాయులేనని వారిని అందరం గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు జి.నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వసంత్, ఉపాద్యాయులు సమీనా బేగం, డి.నాగరాజు, ఎం.సురేఖ, ఎం.శ్రీదేవి, ఓ.గంగమణి, ఏ.యాదయ్య, ప్రకాష్ రావు, కర్చల్ ప్రాథమిక పాటశాల ఉపాద్యాయులు ధన్ రాజ్, రాజు, పూర్వపు ఉపాద్యాయుడు సూరయ్య, గ్రామ పెద్దలు, రాజీ రెడ్డి, చంద్ర రెడ్డి, వీరన్న, యువకులు అశోక్, ప్రేమ్ కుమార్, నయీమ్, జగదీష్, ప్రకాష్, సుధాకర్, దిల్ ధర్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఎంపీటీసీ జడ్పిటిసి ఓటర్ల జాబితా ప్రదర్శన



తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 6/ అడవిదేవులపల్లి :

తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం శనివారం ఎంపీటీసీలు,జడ్పీటీసీ యొక్క పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ అభివుద్ధి అధికారి కార్యాలయంలో పబ్లికేషన్ చెయ్యడం జరిగిందని,ఎంపీడీవో మాతంగి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని,5 ఎంపీటీసీలు,1 జడ్పీటీసీ,14 వేల ఓటర్లు,26 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని పరిశీలించి,2025 సెప్టెంబర్ 06 నుండి 2025 సెప్టెంబర్ 08 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండి మోసిబిన్ మహమ్మద్,ఏపీఓ సూరా నాయక్,పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,ఇంచార్జ్ ఈసీ రాధ,టిఏ వినోద్,జూనియర్ అసిస్టెంట్ శంకర చారి,తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ లు మధు,హరి,మగ్గ, చిన్న,రామ్మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తాం



- ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి ఎండి. అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, రైతుల ఎవరు ఆందోళన చెంద వద్దని,, గూడూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ లు అన్నారు. మండలంలోని వడ్డెరగూడెం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో వారిరువురు మాట్లాడుతూ.. ఇకనుంచి యూరియా పంపిణీ క్లస్టర్ల వారిగా పంపిణీ చేస్తామని అన్నారు. మండలంలో ఐదు క్లస్టర్లు ఉన్నాయి. ఈ క్లస్టర్ల ద్వారా రైతులు యూరియాను తీసుకోవాలని తెలియ చేశారు. అదేవిధంగా యూరియా బస్తాల కోసం ఇచ్చిన టోకెన్ లు రద్దు అయ్యాయని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు నిమ్మ తోట నాగ భవాని, గూడూరు సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో అడ్డకట్ల సత్యనారాయణ, గూడూరు మండల వ్యవసాయ ఏ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



జన్నారం బోజనపు సురేందర్ సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం సోనాపూర్ తండా కు చెందిన బాణావత్ బిక్కు (24) ఆదివారం హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. శనివారం మంచిర్యాల జిల్లా లంబాడా జేఏసి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జేఏసి ప్రెసిడెంట్ భూక్య గోపాల్ సింగ్,ప్రధాన కార్యదర్శి బాణావత్ రాములు నాయక్,గౌరవ అధ్యక్షులు ఆజ్మీర రాజు నాయక్,లకావత్ రాజు నాయక్,బంగారుతండా మాజీ సర్పంచ్ లకావత్ తిరుపతి,కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నాయకులు బోడ రవి నాయక్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి కిరణ్,జరుపుల సజన్ నాయక్,బోడ జయరాం,భూక్య ధర్మ,రాథోడ్ గోపాల్,రాథోడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఓటర్ల జాబితా ప్రదర్శన

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)



మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితాను పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఎంపీడీఓ శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రదర్శించారు.17 ఎంపీటీసీ,ఒక జడ్పీటిసి ఓటర్ల జాబితా,92 పోలింగ్ స్టేషన్ ల వివరాలను ప్రకటించారు. ఈ జాబితాపై ఏమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబందిత ఓటర్లు ఈ నెల 8 వరకు పంచాయితీ ఆయా గ్రామాల కార్యదర్శులకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 8 న గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల మండల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీఓ రమేష్ బాబు, జేఈ రాజయ్య, ఎంపిడిఓ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ అడ్డాగా భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

-చర్లపల్లిలో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ ఆపరేషన్..
-కెమికల్ ఫ్యాక్టరీ మాటున డ్రగ్స్ తయారీ
-బంగ్లాదేశీ మహిళ అరెస్ట్‌తో బయటపడ్డ డ్రగ్స్ గుట్టు...
-వాఘ్దేవి ల్యాబ్స్ రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యం..
-32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం..
-ఫ్యాక్టరీలో పెద్దఎత్తున ఎండీ డ్రగ్స్ తయారీ
-13 మందిని అరెస్ట్ చేసిన మహారాష్ట్ర పోలీసులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్06 తెలంగాణ పత్రిక :





హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ.12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్‌ను,రా ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే. మహారాష్ట్రకు చెందిన మీరా-భయందర్, వసాయి-విరార్ పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు.ఈ క్రమంలో తమ గూఢచారు లను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు,స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.వాఘ్దేవి ల్యాబ్స్ అనే నకిలీ లైసెన్స్‌తో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యాధునిక పరికరాలతో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు.ఈ దాడిలో ఫ్యాక్టరీ యజమాని, రసాయన నిపుణుడైన శ్రీనివాస్‌తో పాటు అతని సహచరుడు తానాజీ పాటే,ఓ విదేశీయుడు సహా మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుల నుంచి ప్రాథమి కంగా 100 గ్రాముల ఎండీ డ్రగ్, రూ. 25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో జరిపిన సోదాలలో డ్రగ్స్ తయారీకి వినియోగించే సుమారు 32,000 లీటర్ల రసాయనాలతో పాటు, భారీ ఉత్పత్తి యూనిట్లను కూడా సీజ్ చేశారు.ఈ ఫ్యాక్టరీ నుంచి తయారైన మాదకద్రవ్యాలను మహారాష్ట్రతో పాటు అనేక ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.ఇంత పెద్ద నెట్‌వర్క్ హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది.దేశ వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్టు గుర్తింపు.ఈ కేసులో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# సెప్టెంబర్ 8 న హుస్నాబాద్ ఏమ్మెల్యే మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక. 06





సెప్టెంబర్ 8 న హుస్నాబాద్ మ్మెల్యే మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి మాలమహానాడు పిలుపు ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లోని 7 మండలాల బాద్యులు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ జాతీయ మాలమహానాడు ఇంచార్జ్ అరె కిశోర్ అధ్యకతన జరిగిన సమావేశంలో నియోజకవర్గం లోని మాల సోదర సోదరీమణులు అందరూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చినారు. తెలంగాణలో అన్ని 119 ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడించాలని జాతీయ మలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు పిలుపునిచ్చిన నేపథ్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యేమంత్రి క్యాంపు కార్యాలన్నీ ముట్టడించడానికి నియోజకవర్గం లోని మాలలు అందరూ కదిలి రావాలి రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలి %+ూ% నంబర్ 99 ని తక్షణమే సవరించాలి మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో 99 ప్రతులను క్యాంప్ కార్యాలయం ముందు కాల్చివేయండి అసెంబ్లీలో ఎందుకు మాలలకు జరుగుతున్న అన్యాయం పై ఏ మాల మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడరు? మాల దాని అనుబంధ కులాల విద్యార్థులు విద్యా, ఉద్యోగ సీట్లల్లో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు %ాజ% వర్గీకరణ %+ూ% 99 పాపం లో అందరి %మీూా% ల భాగస్వామ్యం ఉంది అందుకే ముట్టడి %+శీ% 99 సవరించే వరకు పోరాటం ఆగదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడు మాలల పై కుట్రలు చేస్తే పాతాళంలోకి తొక్కుతాం, ఖబర్దార్ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఇచ్చిన పిలుపుమేరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న మాల సోదరీ సోదరులందరూ ప్రతి మండలం ప్రతి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే మంత్రి క్యాంపు కార్యాలానికి ముట్టడిగా రావాల్సిందిగ జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ పిలుపునిచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురదృష్టకరం అని అన్నారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి వాళ్లకు తీరని అన్యాయం చేశారు అంతేకాకుండా జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు రోస్టర్ పాయింట్ 22 నుండి 16 పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు, ఈ విషయం పట్ల మాల ప్రజాపతినిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు, మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున హుస్నాబాద్ నియోజకవర్గ-లోని ఎమ్మెల్యే మంత్రి క్యాంప్ కార్యాలయన్నీ ముట్టడిస్తున్నామని ప్రకటించారు. క్యాంపు కార్యాలయ- ముట్టడికి మాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని కోరారు. మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా ఎన్ని కుట్రలు చేసినా వారిని పాతాళంలోకి తొక్కి వేస్తామని హెచ్చరించారు. అదేవిదంగా అన్ని మండల అధ్యక్షులు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మండలాల నుంచి పెద్ద ఎత్తున మాల, మాల అనుబంద కుల బాధ్యులను తీసుకువచ్చి విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకటస్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ జాల శ్రీనివాస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గంగాధర్, చిగురు మామిడి మండల బాధ్యులు బోలుమల్ల రాజమౌళి, హుస్నాబాద్ జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్, కోహెడ మండల నాయకులు పాక శ్రీనివాస్, అక్కన్నపేట మండలం నాయకులు గిరిమల్ల యాదగిరి, గద్దం రమేష్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు కామాద్రి మురళి, మరియు ఇతర కులభందవులు పాల్గొన్నారు.

# మానవతా మూర్తి - పీట్ల కథాల్ 20 వేల ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:



సమాజంలో కొందరి జీవన విధానం, సహాయస్ఫూర్తి, అనేక మందికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇలాంటి మానవతా గుణాలను ప్రదర్శిస్తూ, మెడికల్ ఖర్చుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్న ప్రగతి నగర్ కు చెందిన బోదాస్ నర్సింహులుకు ఆర్థిక సహాయం అందించారు దాత, చిరు వ్యాపార వేత్త పీట్ల కథాల్. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న నర్సింహులు కుటుంబానికి పీట్ల కథాల్ రూ.20,000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కథాల్ ఈ ఉదారతపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పార్టీ, కులం, మతం అనే తేడా లేకుండా సహాయం చేయడం నిజమైన మానవత్వం. కథాల్ చూపిన దాతృత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శం" స్థానిక ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. వైద్య సేవలు ఎంత ఖరీదైనవో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న పేద కుటుంబాలకు భరోసానిచ్చే చేయూత చాలా గొప్పదని ప్రజలు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో పీట్ల కథాల్ అందించిన రూ.20 వేల సహాయం నర్సింహుల కుటుంబానికి ఆశాజ్యోతి లాంటిదిగా నిలిచింది."ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడం మన మానవ ధర్మం" అని పీట్ల కథాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇలాంటి పరిస్థితుల్లో మాకు అండగా నిలిచి ఆపద్బాంధవుడిలా ఆదుకున్నందుకు పీట్ల కథాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు, యువత, సంఘ ప్రతినిధులు పీట్ల కథాల్ ని అభినందిస్తూ, "సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు ఉండాలని కోరుకున్నారు.

## తండ్రిని కోల్పోయిన మేడిపల్లి సంపత్ నివాళులు అర్పించిన నల్లాల ఓదెలు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక)

మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ తండ్రి పాపయ్య, కి నివాళులు అర్పించిన మాజీ విప్, మాజీ చెన్నూరు శాసనసభ్యులు నల్లాల ఓదెలు,మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్.తండ్రి మేడిపల్లి పాపయ్య, స్వర్గస్తులవగా విషయం తెలుసుకొని కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, రామన్నపల్లి గ్రామంలోని వారి స్వగృహం నందు పాపయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ విప్, మాజీ చెన్నూరు శాసనసభ్యులు నల్లాల ఓదెలు




PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

**-గణేష్ శోభాయాత్ర కు అని పార్టీ నాయకులతో కలిసి ఎర్నేని స్వాగతం -**

**-వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు -**

కోదాడ : సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక )





వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోదాడ మాజీ సర్పంచ్ బాబు అన్నారు శనివారం కోదాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలకు అన్ని పార్టీల నాయకులతో కలిసి స్వాగతం పలికి అనంతరం మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో స్నేహభావాలు పెంపొందుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కోదాడలో గణేష్ నవరాత్రులు విజయవంతంగా కొనసాగడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అని వేళలా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పారసీతయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, దేవమ్మ, బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణరావు, సైదేశ్వర రావు, తదితరులు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే విజయం

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో జరిగినటువంటి. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని. బి ఆర్ ఎస్ పార్టీ మొన్న చేపట్టిన ఉరియా కొరత రాస్తారోకలో ఎటువంటి నిజం లేదు వెంకటాపురం మండలంలోని ఉరియా కొరత లేనప్పటికీ కావాలని దృష్టి ప్రచారం చేయడానికి బి ఆర్ ఎస్ పార్టీ ఒడిగడుతుంది. దీన్ని మేము కాంగ్రెస్ పార్టీ నుంచి తీవ్రంగా ఖండిస్తున్నాం వెంకటాపురం మండలంలోని ఉరియా ఖరీఫ్ సీజన్ కు 800 మెట్రిక్ టన్నులు వినియోగం ఉండగా. ఇప్పటికే 600 మెట్రిక్ టన్నులు రైతులకు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖ పరిధిలో సుమారు 100 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నది. అదనపు నిలవ కొరకు. ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దృష్టికి తీసుకువెళ్లగా. ఆయన తక్షణమే వ్యవసాయ శాఖ వారితో సంప్రదించి అదనంగా 30 మెట్రిక్ టన్నుల నిలువలో పెంచుట కొరకు హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలను మభ్యే పెట్టేందుకు బి ఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుంది. తక్షణమే కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాకలను వెనుక్కు తీసుకోవాలని. లేదంటే స్థానిక ఎన్నికల్లో మరోసారి బీ ఆర్ ఎస్ పార్టీ పరాజయం అవ్వడం ఖాయమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. చిట్టి మల్ల దేవా. యాసం రమేష్, రైతులు సురేష్. బోటా విజయ్. షేక్ షంషుద్దీన్. బొల్లె పురుషోత్తం సువ్వ వెంకటేష్ చెల్లూరు పాండు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులకు వాసవి వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కరీంనగర్ సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)



వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సి గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని కరీంనగర్ వాసవి వాగ్దేవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రూపశ్రీ ఒజ్జల రాజమణి లు ఒక ప్రకటన లో తెలిపారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు కేసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా గురువారం సేవలో భాగంగా పేపర్ బాయ్ ను సన్మానించామని దానిలో భాగంగా శనివారం వివిధ పత్రికలలో పాత్రికేయులుగా పనిచేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి వాగ్దేవి క్లబ్ వ్యవస్థాక అధ్యక్షురాలు రూపశ్రీ మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్త జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే సెప్టెంబర్ మొదటి వారంలో అన్ని రంగాల్లో ఉన్న వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సమాజంలో ఎవరికి సేవ చేయాలన్న ముందు ఉండేది ఆర్యవైశ్యులే అని అలాంటి ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలబడి వాసవి వాగ్దేవి క్లబ్ ద్వారా నిస్వార్థంగా సేవ చేస్తూ ఎంతోమందికి చేయూతను ఇస్తున్నారని తెలిపారు. నిస్వార్థంగా సేవ చేయడం చేయడం ఒక వైశ్యులకే ఉంటుందని భవిష్యత్తులో కూడా వాసవి వాగ్దేవి క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపిసి పబ్బ అరుణ రీజియన్ చైర్ పర్సన్ రాధా కిషన్ తోపాటు పలువురు వాసవి వాగ్దేవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యక్షురాలు కవిత ను కలిసి మద్దతు తెలిపిన గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్6(తెలంగాణ పత్రిక)



హైదరాబాదులో తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను కలిసిన బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్,ఇతర నాయకులు వారిని కలిసి మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. బిసి ఉద్యమ బలోపేతం నలభై రెండు శాతం రిజర్వేషన్ పైన మరింత తీవ్రస్థాయిలో ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని బిసి రిజర్వేషన్ అమలు కోసం జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా భవిష్యత్తు లో అనేక కార్యక్రమల రూపకల్పన జరుగుతుందని వారు అన్నారు.రానున్న రోజులలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ చేసే ప్రతి ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకు పోవాలని 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసిలను, బిసి సంఘం నాయకులను మేధావులను, ఇతర ప్రజా సంఘాలను, కలుపుక విస్తృతమైన ప్రజా జాగరణ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని కవిత సూచన చేయడం జరిగింది.ప్రతి ఉద్యమానికి కరీంనగర్ జిల్లా ఆయువు పట్టు అలాంటి కరీంనగర్ జిల్లాకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరడం జరిగింది.ప్రస్తుత పరిస్థితులలో జాగృతి కార్యకర్తలు కానీ, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులకు నేను అండగా ఉంటానని వారు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ధైర్యంగా ముందుకు పోవాలని వారు అన్నారు.బిసి ఉద్యమం బలోపేతం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కవిత భవిష్యత్ లో ఎలాంటి నిర్ణయం తీసుకున్న వారికి తమ సంపూర్ణ మద్దతు కవిత కే ఉంటుందని గుంజపడుగు హరిప్రసాద్ వారికి తెలియచేయడం జరిగింది.

# ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు

**-సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు**

పినపాక ఆర్ సి, సెప్టెంబర్ 6(తెలంగాణ పత్రిక)





సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులో జర్నలిస్టు వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడమే జర్నలిజమని తెలిపారు. ప్రతి సమస్యను వెలికి తీసి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను తీర్చడంలో పాత్రికేయుల పాత్ర ముఖ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. కొంతమంది పాత్రికేయులు పెద్ద పేపరు, చిన్న పేపరు అని వ్యత్యాసం చూపుతూ విషం చిమ్ముతున్నారని, వీరి పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోజుకొక విధంగా అధికారుల దగ్గర చేరి వారి చెవుల్లో జోరు ఈగల్ల వాళ్ల పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. ఇటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. పినపాక మండలంలో పాత్రికేయుల విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని తెలిపారు. కొన్ని జోగుడు వార్తలు రాస్తూ అధికారులకు మాదే పెద్ద పేపర్ అని తెలుపుతున్నారని అన్నారు. పినపాక మండల వ్యాప్తంగా సుమారుగా 30 పేపర్లు బిగ్ పేపర్ లిస్టులో ఉన్నాయని, అధికారులు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. ప్రజా సమస్యలను తీరుస్తూ, నిత్యం ప్రజల పక్షాన నిలబడటమే జర్నలిజం అని తెలిపారు. జర్నలిస్టు వృత్తిని నీతి నిజాయితీతో అధికారులకు సహకరిస్తూ, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులు యాకన్నా, ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజశేఖర్, ట్రెజరర్ గుమాస్ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు బోడ లక్ష్మణ్, కొంపెల్లి మల్లేష్, సహాయ కార్యదర్శి కొంపల్లి నాగేష్, క్రీడా విభాగం రేసు కోటి, సభ్యులు గొడిశాల యోగి, దిలీప్, ఎండి రియాజ్, దొడ్డ శ్రీనివాస్, తోకల శంకర్, మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం వేడుకలు



పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం అప్పన్నపేట పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనం వేడుకలు శనివారం తెల్లవారుజాము వరకు ప్రశాంతంగా ముగిశాయి. అప్పన్నపేట్, బొంపెల్లితో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 30 విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. భారీ క్రేన్ సహాయంతో పెద్ద,చిన్న గణనాథ విగ్రహ నిమజ్జన ఘట్టం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తవడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.చెరువు వద్దకు నిమజ్జనం వేడుకలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పంచాయితీ కార్యదర్శి శ్రీలత ఆధ్వర్యంలో సిబ్బంది నిమజ్జన ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరె సంతోష్ ఆధ్వర్యంలో నిమజ్జనం సజావుగా సాగేందుకు పలువురు సహకరించారు.

## వైద్యరంగంలో మౌలిక సదుపాయాలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నాం మంత్రి దామోదర్ రాజనర్సింహా



తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (సెప్టెంబర్ 6)

జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగం లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శనివారం సంగారెడ్డి లోని జడ్పీ కార్యాలయంలో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలల లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థుల హాస్టల్ నిర్వహణ కు అవసరమైన సదుపాయాల కల్పన , బెడ్స్ , కిచెన్ సామాగ్రి , టేబుల్స్ , ప్లేట్స్ , బుక్స్ , డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు , స్పోర్ట్స్ కిట్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పై సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో చేపట్టే పనులపై నివేదిక ను సమర్పించాలని అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగం లోని స్కూల్స్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు.

## రికార్డ్ స్థాయిలో కాన్వాసింగ్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డూ పాట 3, లక్షల 51,557 వేల రూపాయలు.



కోదాడ : సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక ).

కోదాడ పట్టణ కాన్వాసింగ్ ఏజెన్సీ గణేష్ ఉత్సవ కమిటీ గణేశుని 251 కేజీల లడ్డూ రికార్డు స్థాయి ధర పలికింది.శనివారం కోదాడ క్యాన్వాసింగ్ ఏజెన్సీస్ అధ్యక్షుడుహనుమంతరావు, గట్ల కోటేశ్వరరావు,వెంపటి మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని లడ్డూ వేలం పాటలో చాలా మంది ఔత్సాహికులు పోటా పోటీగా పాల్గొన్నారు.చివరకు లడ్డూను శ్రీ లక్ష్మి సాయి లారీ సప్లై ఆఫీస్ వారు అయిన చింతల వీరయ్య %ఁ% స్టాఫ్ రూ.3,51,557 రికార్డ్ ధరకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ లడ్డూ వేలంపాట లో చింతల శ్రీను,రాజుల లక్ష్మయ్య, దొంగల వెంకటేశ్వర్లు, సతీష్, రామకృష్ణ,గుండు శ్రీను,ఆర్ ఎ చంద్రశేఖర్,పొట్ట చెన్నయ్య, గాబు శివాజీ,లక్ష్మణ్,వీరబాబు నవీన్, వినోద్,అనంత రాములు, వెంకటేశ్వర్లు,గోపి,కోటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



దమ్మపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 06 :

దమ్మపేట మండల కేంద్రంలో గల ఎ.ఐ.ఎం మోడల్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. విద్యార్థులు గురువులను గౌరవించాలని, గురువులు నేర్పిన విద్యాబుద్ధులు క్రమశిక్షణతో నేర్చుకొని గొప్ప వాళ్ళు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎం మోడల్ స్కూల్ కరస్పాండెంట్ నర్సన్, ప్రిన్సిపాల్ అనంతరావు, వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు అత్యం వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవెల్లి సురేష్, చారుగుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

-ఖానాపురంలో విఘ్నేశ్వరుడికి ఘనంగా వీడ్కోలు -

-డప్పుల చప్పుళ్లు, నృత్యాలతో హోరెత్తించిన యువత -



కోదాడ : సెప్టెంబర్ 06 ( తెలంగాణ పత్రిక )

ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడి శనివారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. శోభాయాత్రలో గణనాథుని విగ్రహాన్ని అలంకరించి ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది. శోభాయాత్రలో డప్పుల చప్పుళ్లు, కోలాటాల నడుమ చిన్నారులు, యువకులు నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. జయ జయ ధ్వానాల మధ్య 'పుర' వీధులు వినాయక నిమజ్జన శోభాయాత్రతో పులకించిపోయాయి. గణేశాయ.పానీలాయా గణపతి బొప్పా మోరియా మంగళమూర్తి మోరియా, భోలో గణేశ్ మహరాజ్కో జై అంటూ భక్తిపారవశ్యంతో భక్తులు గణనాథునికి 'ఘన'మైన వీడ్కోలు పలికారు. ఏకదంతుడిని సాగనంపేందుకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలో పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే జర్నలిస్ట్ డే వేడుకలు



గుండాల సెప్టెంబరు 6 తెలంగాణ పత్రిక

ఉపాధ్యాయ దినోత్సవం మరియు జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా గుండాల జడ్పీహెచ్ఎ ప్రాంగణంలో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులను సన్మానించి, వారి సేవలను గుర్తుచేసుకున్నారు.పాత్రికేయులు సమాజానికి అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో, సమాజానికి మార్గనిర్దేశం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల సీఐ ఎల్ రవీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, గుండాల ఎంఈఓ కే. సార్వతమ్మ టి టి డబ్ల్యు ఆర్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఎంపీపీ ఎస్ఎం రమేష్, మానాల ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పత్రికల ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం ముఖ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు నేర్పింది యూనివర్సిటీ

-అనేక విభాగాల తో కాకతీయ యునివర్సిటీ...

-ఎందరో మహానుభావులను తీర్చి దిద్దిన సరస్వతీ నిలయం.

-సేకరణ డాక్టర్ టి సాంబశివ రావు. (సోషయాజీ)

మణుగూరు సెప్టెంబర్ 6, తెలంగాణ పత్రిక.

కాకతీయ యూనిర్సిటీ అనేది 1976 లో ప్రతిష్టాత్మంగా నిర్మించిన ఓ గొప్ప విద్యా నిర్మాణం నేడు రాష్ట్రములో రెండవ పెద్ద యూనివర్సిటీ గా పేరు పొందీ ఎంతో మంది జీవితాలకు వెలుగులు చూపుతుంది.మొదటగా 4 విభాగాలతో ప్రారంభం జరిగి తన విస్తరణ విద్యా విధానాలలో జరుగుతున్న మార్పులు విప్లవాత్మక అదునికారాలలో అనేక విద్యా విభాగాలుగా వృద్ది చెంది 28 విభాగాలుగా కొనసాగుతుంది. ప్రత్యేకముగా 5వెలు పైగా విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ విద్యా శకానికి తనవంతు సేవలు చేస్తూ ఎంతో మంది విద్యార్థులను విజ్ఞానులుగా,నిరుద్యోగులను ఉద్యోగులుగా మారుస్తూ తన గర్భములోదాచుకుంటుంది.650 ఎకరాల సువిశాల యూనివర్సిటీ లో అందమైన అటవీ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తూ సందర్శకులకు కూడా ఓ ప్రత్యేక అనుభూతి కలుగా చేస్తూ పేరు ప్రఖ్యాతలు పొందుతుంది. ఎక్కడైనా ఒక నిర్మాణ శైలి లో భవనాలు ఉంటాయి కానీ యూనివర్సిటీ ఆర్ట్ తోనే తన సౌజన్యన్ని ప్రతీకగా నిలుస్తూ తొలి అడుగు అందముగా ప్రశాంతముగా చూపిన తొలి నిర్మాణం కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్, యూనివర్సిటీ ద్వారా పరిశోధన రంగములో కూడా అనేక సేవలు అందిస్తూ 3 సం" ఒకసారి పరిశోధకులు సాధించిన డాక్టరేట్ మరియు వివిధ విద్యా విభాగాలలో సాధించిన ప్రగతిని గోల్డ్ మెడల్ తో సత్కరించిండి మంచి ప్రేరణ చూపుతూ ముందు తరాలకు మంచి స్ఫూర్తి నింపుతుంది. కాకతీయ యూనివర్సిటీ ప్రత్యేక ఆకర్షణీయంగా క్రీడల మైదానం,జిమ్ సెంటర్, హెల్త్ సెంటర్ పర్యవేక్షణలో ఉండటం విశేషం సాయంత్రం సమయాన అనేక మంది పాదచారులు వాకింగ్ చేస్తూ తమ ఆరోగ్యానికి నిదర్శనంగా నిలిచింది. స్కూల్ డిస్టెన్స్, లెర్నింగ్ సెంటర్ ద్వారా వృతి విద్యా కోర్సు లో ద్వారా విద్యా విభాగంలో దూరం నుంచి రాలేని ఎందరికో విద్యా సేవలు చేస్తోంది. యూనివర్సిటీ రక్షణ నిమిత్తం ఓ ప్రత్యేక రక్షక బట నిలయం (పోలీసు స్టేషన్) అందుబాటులో ఉంచి విద్యార్థులకు రక్షణ మారుతూ బయటనుంచి ప్రమాదాలు రానివ్వకుండా, అంతార్ సమస్యలకు పరిష్కారం చూపుతూ. విద్యాలయం ప్రతి పదిలం చేస్తోంది (విద్యా, వైజ్ఞానిక, సామాజిక అనేక అంశాలమీద ప్రత్యేక ప్రోగ్రామ్స్ చేస్తూ) సెనెట్ హాల్, ఆడిటోరియం ఇంకా డిపార్ట్మెంట్ హాల్స్ ఎందరో మేదో వర్గాన్ని పరిచయం చేస్తోంది. కళల సంస్కృతి పరిజయంచేలా అనేక కార్యక్రమాలు చెయ్యడం విశేషం గొప్పా గొప్పా వారి జయంతులు, వర్ధంతుల సమయాల్లో వారి విగ్రహాలు అందుబాటులో ఉంచి వారి త్యాగాలను సాధించిన విజయాలను గుర్తు చేస్తూ రేపటి తరాలకు ప్రత్యేక మార్గాలకు పునాది వేస్తుంది,కాకతీయ యూనివర్సిటీ దానికోసం మహానుభవుల విగ్రహాలు నిర్దశ్శిమిస్తాయి . 3 ఉమ్మడి జిల్లాల ప్రత్యక్ష కేంద్రము అయినందున అనేక సమావేశాల ద్వారా అందరిలో ఐక్యత నింపుతున్న కేంద్రీయ విశ్వవిద్యాలయం కాకతీయ యూనివర్సిటీ పోతన హాస్టల్, గణపతి దేవ హాస్టల్ (3) వివేకానంద స్కాలర్ హాస్టల్ విద్యారణ్య హాస్టల్, జబ్జీవన్ హాస్టల్, న్యూ పీజీ హాస్టల్ ( బాయ్స్ ) పద్మాక్షి (7) హాస్టల్ ఇంజినీరింగ్ హాస్టల్ అనేక వసతి గృహాలు ఉండటం విశేషం కాకతీయ యూనివర్సిటీ





అద్భుతమైన విభాగం లైబ్రరీ ఇక్కడ రీడింగ్ హాల్, డిజిటల్ లైబ్రరీ ఇస్నర్ లైబ్రరి దర్శనమ్ ఇస్తాయి.ఇన్నర్ లైబ్రరీ అనేక పరిశోధన గ్రంథాలు, అనేక పోటీ పరీక్ష పుస్తకాలు, వివిధ సామాజిక విలువలు ప్రతిబింబించే పుస్తకాలు సందర్శకులకు ఓ గొప్పా జ్ఞాపకముగా మారడం అతిశయోక్తి కాదు. పట్టు వస్త్రాల సెరికల్చర్ ఓ ప్రత్యేక విభాగం ద్వారా విప్లవాత్మక రంగం లో తన వంతు పాత్ర వేసిన యూనివర్సిటీ సైన్స్ రంగములో పరిశోధకులు లాబ్ ఫెసిలిటీ వివిధ రంగాల పరిశోధన విద్యను అభ్యసించడానికి దేశం నలుమూలలనుంచి అనేకమంది విద్యార్థులు రావడం విశేషం ముఖ్యముగా దేశములో సేవన్ సిస్టర్ పిలవబడే (మణిపూర్, మేఘాలయ మిజోరం నాగాలాండ్ మేఘాలయ అరుణాచల్ ప్రదేశ్ అస్సాం) ఫార్మసీ విభాగం కోసం రావడం విద్యా నైపుణ్యానికి నిదర్శనం యూనివర్సిటీ కొత్తగా నిర్మాణము జరిగి నేటి యాంత్రిక జీవనం లో తగ్గిపోతున్న విలువలూ సామాజిక స్పృహ అవసరాలను గుర్తించి (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ , సామాజిక శాస్త్రం) ఏర్పాటు చెయ్యడం మనిషి జీవన విధానంలో లో సమాజం యొక్క గొప్పా తనాన్ని గుర్తుచేస్తుంది. హ్యూమానిటీ బిల్డింగ్ లో విద్యా, పరిపాలన అంశాలు దేశ ప్రగతికి ఎంతా ప్రభావితం చేస్తోంది అనే ఉద్దేశం చెపుతుంది (పొలిటికల్ సైన్స్ ద్వారా ఒక దేశ ప్రగతి ప్రతిభ మంచి పరిపాలన ద్వారానే వస్తుంది చెపుతూనే అనేక మంది మెదవుల సారాంశాన్ని వెలికి తీస్తుంది,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగము ద్వారా క్రమశిక్షణ దాగిన న్యాయకత్వం మరియు ఆ టీం తీసుకునే నిర్ణయాల మీదా అభివృద్ధి ఏ విధముగా సాగుతుంది చెపుతుంది. (హిస్టరీ, టూరిజం అందం, ఆకర్షణ, గతం అనేది ఓ ప్రాంతానికి గుండె లాంటిది ఎదులంటే గతం వైభవాన్ని కోల్పోకుండా ప్రస్తుతం నిర్మిస్తే భవిష్యత్తు గొప్పా మార్గం అవుతోంది. చరిత్ర విభాగం ద్వారా మన చరిత్ర కారులు సాధించిన ప్రగతి ఫలితాలను విశ్లేషణ చేస్తోంది, పర్యాటక రంగంలో మన సహజ సిద్ద అస్తుల్లు మన పర్యాటక రంగం ఎక్కడైతే ఎక్కువా పర్యాటకులు రాక జరుగుతున్నది అక్కడ అభివృద్ధి ఎక్కువ అనే విశేషణాలో మన పర్యాటక రంగం టూరిజం విభాగము ద్వారా చూపుతుంది. (తెలుగు దేశభాషలందు తెలుగు లెస్స అని కావొచ్చు ఇటాలియన్ ఆఫ్ దీఎస్ట్ కావొచ్చు ప్రాచీన మన కవుల సౌరభం మన భాషను రక్షించుకోవడం ద్వారానే జరుగుతుంది. తెలుగు విభాగములో పరిశోధనలు ద్వారా వారి ప్రాచుర్యాన్ని వెలికి తీయడం జరుగుతుంది. భూగర్భ శాస్త్ర విశేషం అనేది వనరుల నిక్షపానికి దాని వెలికి తియ్యటానికి ఓ మైలురాయి లాంటిది వివిధ నిక్షేపాల పరిశోధన వెలికి తియ్యడం ద్వారా అనేక వనరులను తెలుసుకునే అవకాశం రాష్ట్రీయ కేంద్రీయ ప్రభుత్వాలకు తనవంతు సాయం అమోఘం!(ఫిజిక్స్ గణిత శాస్త్రం విభాగం అనేది చాలా కిష్టమైన విభాగాలలో వీటి పాత్ర చాలా కీలకం కింగ్ ఆఫ్ సైన్స్ అంటే మనకు గుర్తు వచే శాస్త్రం ఫిజిక్స్ విద్యారంగంలో ప్రాథమిక విద్యా స్థాయి నించి కూడా వీటి ప్రభావం చాలా ఉంటుంది యూనివర్సిటీ



స్థాయి ఈ రంగాల ద్వారా మనకు ఉన్న అపోహలు తొలగి మంచి ప్రగతి నైపుణ్యం పొందటానికి సార్థకం చేస్తూ మనల్ని శ్రీనివాస రామానుజం శిష్యులుగా చేస్తోంది.నేటి మన జీవితములో ప్రేమ, బంధాలకు ఎక్కడా స్థానం లేదు సాగే కాలం కరెన్సీ కాలం దాని విలువను చూపే శాస్త్రం అర్థశాస్త్రం నేటి జీవన పరిణామాలు ధనం మూలం అనే నానుడికి అర్థాన్ని జోడించి అర్థ శాస్త్రం అర్థాన్ని అద్దములో చూపుతూ ప్రతీ మనిషి బానిస సంకెళ్ళకు స్వేచ్ఛను చెపుంది, ఎకనామిక్స్ విభాగం. దేశానికి, దేహానికి ఉండాల్సినవి మంచి బలమైన యువతా ఆటల ద్వారానే మన ఐక్యం అని పరువును బరువును మోస్తూ, స్పోర్ట్స్ విభాగము తనదైన ముద్ర వెయ్యడం జరుగుతుంది వివిధ ఆటల ద్వారా స్నేహపూర్వక వాతావరణాన్ని చిగురింప చేస్తూ, ఇండోర్ గేమ్స్ అవుట్డోర్ గేమ్స్, ద్వారా తమ ప్రాభవాన్ని చూపుతుంది.దేశం ప్రతిష్టకు నిర్మాణాలు ఓ వారధి లాంటిది అలాంటి నిర్మాణాలు పునాది శాస్త్రం ఇంజినీరింగ్ విభాగం పెరిగిపోతున్న జనాభా, గ్రామాలు, వారి అవసరాలకు ప్రత్యేక అవసరాలు నిర్మాణాలు ఇంజినీరింగ్ విభాగం ద్వారా చాలా మందికి ఉపాధి తో పాటు మంచి జీవన స్థాయి పెంచడంలో యూనివర్సిటీ ఓ గొప్ప చైతన్యం అవుతుంది. అణ్యుం నీకి సంకెళ్లు వేసే ఈ సమాజములో ఆ సంకెళ్ళను తొలగించి జీవుల, వృక్షాల మనుగడ మీదా పరిశీలన పరిశోధన చేస్తూ-జగదీష్ చంద్రబోస్ లాంటి ఎందరో గొప్ప వాళ్ళను గుర్తు చేస్తున్నా శాస్త్రాలు జంతు శాస్త్రం %ం% వృక్ష శాస్త్రం ఆకలికి మాత్రం హత్య చేసివి జీవులు ఆనందానికి కూడా హత్య చేసేవి మూరా? మానవులు అనే సామాజిక విశ్లేషణి మన జంతు శస్త్రములో ఇమిడుతుంది, ఫార్మసీ మరియు కెమిస్ట్రీ విభాగాలు ల్యాబ్ టెక్నాలజీ, పరముగా వాటి ముద్ర అమోఘం విశ్వములో జరిగే రసాయనిక సమ్మేళనం పాత్ర చాలా ఉంటుంది కెమిస్ట్రీ విభాగాలు ద్వారా మనకు ఎన్నో రసాయనిక చర్య మీదా ప్రభావాన్ని తెలుకోవడం జరుగుతుంది ఈ విభాగం నేటి సమాజములో అత్యంత గొప్ప విభాగం బహుశా ఎక్కువా నోబెల్ పొందింది విరియించే మెడికల్ రంగం పరముగా ఫార్మసీ విస్తృత విప్లవం కొత్త కొత్త మందులు తయారీకీ విరి అవసరాల చాలా ఉన్నది ఇలా ఎన్నో విభాగాలను కొనసాగుతూ మనిషి ఎంత సాధించిన ఎన్నీ సాధించిన చివరికి తనను తానూ నియంత్రించుకోలేక పోతాడు అలాంటి నియంత్రణ విభాగం ఫిజియోలోజి విభాగం, మానవ పెరుగుదల ఒక స్థాయి వద్ద ఆగకున్న మానసిక నైపుణ్యము చాలా ముఖ్యము దానిని విశ్లేషణ దిని గొప్పతనము మీడియా పరముగా కూడా యూనివర్సిటీ తన సేవలు విద్యలు అందిస్తుంది, జర్నలిజం విభాగం, ద్వారా తెలుస్తుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైవు వరుగులు పెడుతున్న యువత ఉద్యోగ వేటలకు ఎంసీఏ, హిత బోధన తో పలు సాఫ్ట్వేర్, ప్లేస్ మెంట్ కల్పన గ్రూప్ వర్క్సమన్వయం తరువున %ం% ఆర్థిక లావాదేవీల విజ్ఞాన ప్రజ్వాలించేందుకు ద్వితీయ తోరణ కూడి మలుపు తలుపు తెరిచే గెలుపు మేనేజ్మెంట్ మరియు కామర్స్.మొద్దుబారి బద్దకాన్ని పొద్దులేపే విద్యతోటి సర్వేపల్లి సంస్కారం మోక్షగుండం విజ్ఞానం విద్యాల్లోని విలువలన్ని విద్యార్థుల బోధన శాల ఎద్యుకేషన్ భవన హారతి పడుతుంది ప్రతి శిష్యునికి జయ భారతి.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం : ఎంపీడీవో సునీల్ కుమార్

-సెప్టెంబర్ 6 నుండి 8 వరకు ఓటర్ జాబితాలో అభ్యంతరాల స్వీకరణ

పినపాక ఆర్ సి, సెప్టెంబర్ 6(తెలంగాణ పత్రిక)

పినపాక మండలంలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ స్థానానికి సంబంధించి ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ముసాయిదా జాబితా మరియు ఓటర్ల ముసాయిదా జాబితాలను ఈ రోజున(సెప్టెంబర్ 6 )తేదీ నందు పినపాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డు నందు ప్రచురించినట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఇట్టి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయంలో , ఓటర్ల ముసాయిదా జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 6 నుండి



8వ తేదీ వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా ప్రజలు తెలియపరచవలసిందిగా కోరడమైనది.

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ , జడ్పీటీసి రెండవ సాధారణ ఎన్నికలుబి 2025 నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేయబడిన పోలింగ్ కేంద్రల జాబితా మరియు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ పై ఈ నెల 8వ తారీఖున ఉదయం 11:30 గంటలకు పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గుర్తింపు పొందిన మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు (అధ్యక్ష/కార్యదర్శి) సకాలంలో ఈ సమావేశానికి తప్పక హాజరు కావాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఈ నెల 8 ములుగు జిల్లా కలెక్టర్ రేటు ముట్టడి జయప్రదం చేయండి

**– వి హె పి ఎస్, ఎమ్మార్పియస్, యం. ఎస్. పి, యం.ఎస్, ఫ్**

మల్లంపల్లి. తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 6,(జిల్లా బ్యూరో )

పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ,ఆదేశాలు మేరకు ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం ములుగు మల్లంపల్లి మండలాల ఇన్చార్జి కళ్లెపెల్లి రమేష్ మాదిగ, అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి. వి. హె. పి. ఎస్,రాష్ట్ర నాయకులు మంచోజు చంద్రమౌళి చారి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, వారు అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని మీ కాలయాపనతోని పరిపాలన కొనసాగుతుందని చేయూత పెన్షన్ దారులు వారి ఆగ్రఆవేశాలు, రోడ్డుకితకముందే వృద్ధులకు 4000 రూపాయలు వితంతులకు 4000 రూపాయలు వికలాంగులకు





6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూడగలగాలని లేని పక్షంలో ఎమ్మార పిఎస్, వి. హె. పి. ఎస్, యం. ఎస్. పి, యం. ఎస్. ఫ్, అనుభంద సంఘాల, ఆధ్వర్యంలో ఈ నెల సెప్టెంబర్ 8,న చలో ములుగు కలెక్టరేట్ ముట్టడి (మహాధర్నా) పెద్ద ఎత్తున వృద్ధుల వితంతువులను మరియు వికలాంగులను సమీకరించి పోరాటం చేసి చేయుట పెన్షన్లు సాధిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీయం. ఎస్. పి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ,కాడపాక శ్యామ్ మాదిగ. వి. హె. పి. ఎస్, మల్లంపల్లి మండల నాయకులు బానోతు యాకూబ్ నాయక్. బానోత్ అచ్చమ్మ. గుగులోతు నరసమ్మ.



గువ్వ బుచ్చయ్య. మిల్కూరి దేవమ్మ. మాలి కిషన్. అంబటి రఘుపతి రెడ్డి. వచ్చా వెంకట్ రెడ్డి. లెక్కల యాదవ రెడ్డి. మాడుగుల లక్ష్మి. కట్కూరి నారాయణరెడ్డి గుగులోతు రమేష్. సోలేటి సార్ లక్ష్మి. కరివేదుల ధనలక్ష్మి. పింగిలి సరోజన. బోను పెల్లి లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు,

# గోనెమ్మ బస్తీలో అంబరానంటిన గణేష్ సంబరాలు



పటాన్చెరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

నవరాత్రి ఉత్సవాలలో విశేష పూజలు అందుకున్న గణనాయకుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికి గంగమ్మ ఒడికి చేర్చారు. పటాన్చెరు పట్టణం గోనెమ్మ బస్తీ గోనెమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సభ్యులు "జై జై గణేశా" నినాదాలతో శోభాయాత్రగా నిర్వహించారు. పది రోజుల పాటు పూజల అనంతరం జరిగిన లడ్డు వేలంలో సాయి నవీన్ గెలుచు కున్నారు. బస్తీ వాసులు నృత్యాలు, డప్పు, డీజే చప్పుళ్ల మధ్య వినాయకుడిని నిమజ్జనం చేశారు. పుర వీధుల్లో మహిళల కోలాటం, లేజర్ లైటింగ్, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, డీజే పాటలకు యువకుల చిందులతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మేకల దయానంద్, సభ్యులు గుండమొల్ల రాజు, భూపాల్, నర్సింగరావు, కరుణాకర్, మహేష్, రాజు, లక్ష్మణ్, శీను, కుల సంఘ సభ్యులు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ విఘ్నహార అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలలో ప్రత్యేక ఘట్టం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ సారి కూడా టీమ్ విఘ్నహార అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన గణేష్ ఉత్సవాలు వైభవంగా సాగాయి. నవరాత్రి కాలంలో ఎన్నో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, నిమజ్జన వేడుకలలో లడ్డూ వేలంపాట విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ లడ్డూ వేలంపాటలో బోనగిరి సాయి రాజ్ , తమ అమ్మా–నాన్నలు బోనగిరి భాస్కర్ , లక్ష్మి రాధిక గారుల ఆశీస్సులు, ప్రోత్సాహంతో, గణపతి బాప్పా లడ్డూని విజయవంతంగా కైవసం చేసుకున్నారు. లడ్డూ కైవసం చేసుకున్న ధర అక్షరాల లక్ష రూపాయలు (1,00,000/-) కావడం గణపతి మీద ఉన్న అపారమైన భక్తి, విశ్వాసానికి నిదర్శనం. ఈ సందర్భంగా టీమ్ విఘ్నహార అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ "గణపతి బాప్పా ఆశీస్సులు ఎల్లప్పుడూ భక్తులందరిపై ఉండాలి. బోనగిరి కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని మనసారా కోరుకుంటున్నాం" అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు విశేషంగా సహకరించిన డీఆర్ కిలారు సునీల్ గారుకు మరియు ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో లడ్డూ



వేలంపాట కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, అది గణపతి కృపను పొందే శుభసందర్భం. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఐక్యత, సానుభూతి, భక్తి విలువలు మరింత పెరుగుతున్నాయి. గణపతి బాప్పా మోరియా – అగల సంవత్సరం లవ్కర్యా!

# నామాపూర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుడి శోభాయాత్ర



ముస్తాబాద్ సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)

శుద్ధ చవితి మొదలుకొని నేటి వరకు ప్రత్యేక పూజలు జరుపుతూ ప్రసాదం నివేదన చేస్తూ గణపతి మండపాల ముందు మహా అన్నదానాలను ఏర్పాటు చేస్తూ కుంకుమ పూజలు,దీపాలంకరణ పూజలు,ప్రతిరోజు భజనలు చేస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకున్నారు. గణపతి విగ్రహాల నిమజ్జన ప్రక్రియలో భాగంగా గణనాథుని సన్నిధిలో ఉన్నటు వంటి లడ్డు వేలం పాటను భక్తులు పోటాపోటీగా పోటీపడుతూ వేలం పాటను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గణపతి విగ్రహాన్ని కదిలించి ప్రత్యేక పూజలు జరిపించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులు, చట్టాలు, సంక్షేమ ఫలాలు పొందవలసిన గిరి పుత్రులకు తీవ్ర అన్యాయం

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్,బి గెస్ట్ హౌస్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని దేశ పార్లమెంటులో ఆర్.టి.ఐ వేసి 342 ఆర్టికల్ ప్రకారం 1976 లంబాడీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తింపు లేదని పత్రాలను సంపాదించి 2011లో హైకోర్టులో మొదటిసారిగా లంబాడీల పై కేసు నమోదు చేయించిన ఆదివాసి సంక్షేమ పరిషత్, ఉమ్మడి సంఘాలకు మాత్రమే ఉందని అన్నారు. 1976



సంవత్సరంలో అమల్లోకి వచ్చిన ఎస్సీ,ఎస్టీ ఆడినన్స్ చట్టం ప్రకారం మూడు వర్గాలను ఎస్టీలుగా పేర్కొనబడిన కులాలను బంజారా, సుగాలీలను పరిగణించ లేదు. వీళ్ళు అసలైన ఆదివాసులు కాదని వాళ్ళను ఎస్టి జాబితాలో పరిగణించడం వల్ల విద్య, ఉద్యోగం సంక్షేమ పథకాలలో అక్రమంగా లబ్ధి పొందుతున్నారని మండిపడ్డారు. ఆదివాసులకు భిన్నమైన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు, ఎన్నో హక్కులు చట్టాలు సంక్షేమ పథకాలు కలిగి ఉన్నప్పటికీ కూడా పొందవలసిన గిరిపుత్రులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసి సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసియువతి, యువకులు కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆదివాసి అస్తిత్వం కాపాడా లని పెద్ద ఎత్తున ఆదివాసులు కలిసికట్టుగా ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆదివాసి సమాజానికి పిలుపునిచ్చారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటా పురం మండల అధ్యక్షులు కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కార్యదర్శి కుర్సం శంకర్, తాటి నాగరాజు, రఘు,రాజ్ కుమార్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఫోక్సో చట్టం పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థిని లకు ఫోక్సో చట్టం తో పాటు హక్కుల పైన శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కేసు వర్కర్ సాయిరాం శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయిరాం పాఠశాల విద్యార్థినిలకు ఫోక్సో చట్టం,హక్కుల పై సవివరంగా అవగాహన కల్పిస్తూ దీనితోపాటు అత్యవసర సమయంలో ఏదైనా ఏదైనా అవసరం పడితే 1098కు కాల్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగా సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్ గురించి కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కేసువర్కర్ సాయిరాం, కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అండగా నిలిచారు. కనకయ్య దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో 6,500/- రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కనకయ్య తెలంగాణ రాష్ట్రం



కోసం ఎంతో కష్టపడ్డారని తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి పోరాడారని కొనియాడారు. పేద కుటుంబంలో ఉన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలని ఈ ప్రాంతంలో పోరాటం చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుతో మాట్లాడి కనకయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డా.జనగామ రవి, దబ్బెట చంద్రకళ, కందుల అశోక్ పటేల్,కోడూరి రాజీరు గౌడ్, సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి ,బత్తుల శంకర్ ,కందుల సదాశివ్, రాజేశం, శ్రీనివాస్,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



కాకతీయ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు. కాకతీయ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి , గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ వి. సుబ్బారావు రిటైర్డ్ గౌట్. లెక్చరర్ వెంకటయ్య , కాకతీయ కళాశాల ప్రిన్సిపల్ మాధవ రెడ్డి , ఏవో వీరా రెడ్డి అధ్యపక బృందం పాల్గొన్నారు. విద్యార్థులు వచ్చిన అతిథులకు అధ్యాపక బృందంని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అతిథులు విద్యా యొక్క ప్రాముఖ్యతని నైతిక విలువలని విద్యార్థులకి తెలియజేశారు.

# ఈనెల 10వ తేదీన చిట్యాల ఐలమ్మ గారి వర్ధంతిని విజయవంతం చేయాలి

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

ఈ నెల 10వ తెలంగాణ వీరనారి చిట్యాల చాకలి అయిలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద నిర్వహించడం జరుగుతుంది. కావున యూనివర్సిటీ అన్ని విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మేధావులు యువకులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రజక విద్యార్థి సంఘం పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రజక విద్యార్థి సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ కత్తెరపల్లి దామోదర్, కేయూ ఇన్చార్జి కొరపెల్లి రాజేష్, రామారపు రాజు, బిజిగిరి శ్రావణ్, తాడవేన రమేష్ తదితరులు ఉన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## వినాయక లడ్డును సొంతం చేసుకున్న దుంపటి సందీప్



**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 6:**

రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే లడ్డూ వేలంపాట ఈసారి కూడా అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోగా, లడ్డూ వేలంపాటను చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేలంపాట ప్రారంభమైన వెంటనే భక్తుల మధ్య పోటీ వాతావరణం నెలకొంది. ఒక్కొక్కరుగా ధరలు పెంచుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరికి రూ.21,600/- అత్యధిక ధర పలికిన దుంపటి సందీప్ గారు లడ్డూను విజయవంతంగా సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ ఘనంగా సన్మానం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ - లడ్డూ వేలంపాట కేవలం సంప్రదాయమే కాక, వినాయకునిపై భక్తి, విశ్వాసాలకు ప్రతీక అన్నారు. భక్తులు స్వామి దర్శనం పొందేందుకు, వేలంపాటలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొనడం విశేషమని తెలిపారు. వేలంపాట అనంతరం గ్రామమంతా పండగ శోభతో కళకళలాడింది. వినాయకుని మహిమను చాటి చెప్పే ఈ వేలంపాటలో పాల్గొన్న అందరికీ భక్తి పరవశం నింపిందని భక్తులు పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**మల్లాపూర్,సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక)**

గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మధుబాబు గ్రామంలోనే మొదటి ప్రభుత్వ ఉపాధ్యాయడుగా ఉద్యోగం సాధించి, ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలందించినందుకు గాను సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయుడి ప్రశంసా పత్రం అందుకున్న మధుబాబును గుండంపల్లి గ్రామ ప్రజలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య, లక్ష్మారెడ్డి, దేవయ్య, డీలర్ నర్సయ్య, కిరణ్, శ్రీశైలమల్లేష్, రాజేష్, గంగాధర్, సాగర్, అశోక్, రంజిత్, తిరుపతి, రాజారెడ్డి, మారుతి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టును పరిశీలించిన శ్యామ్ నాయక్



**వాంకిడి,సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండలం లోని ఎనోలి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టును ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీరా శ్యామ్ నాయక్ పరిశీలించారు. వర్షాలతో కల్వర్టు కొట్టుకుపోవడంతో గ్రామస్తులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దెబ్బతిన్నా కల్వర్టును వెంటనే నిర్మించాలని గ్రామస్తులు శ్యామ్ నాయక్ ను కోరారు. శ్యామ్ నాయక్ స్పందించి, ఈ సమస్యను ఉన్నతాధికారులను దృష్టికి తీసుకొని వెళ్ళి త్వరిత గతిన దెబ్బతిన్నా కల్వర్టునిర్మాణ పనులను చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపక్ ముండే, ఖొబ్రగడె విలాస్, వెంకటేష్, విశ్వనాథ్, రహీం మరియు గ్రామస్తులు ఉన్నారు.

## బిజెపి సర్కార్ మరో గిఫ్ట్ జీఎస్టీ తగ్గింపు

**మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్( తెలంగాణ పత్రిక)**



మామడ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోడీ గారికి పాలాభిషేకం పేద మధ్యతరగతి ప్రజలకు బిజెపి సర్కార్ మరో గిఫ్ట్ ఇచ్చింది పేద ప్రజల మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి జి.ఎస్.టి తగ్గింపు నిర్ణయంతో బిజెపి మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్. (అడ్వకేట్) హర్షం వ్యక్తం చేస్తూ మామడ మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలసి మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొంద్ర రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లక్క వెంకటరమణ, సుంచు శ్రీనివాస్, పందిరి సూరి, శ్రీనివాస్, ఆశన్న, నరేందర్ రెడ్డి, నరేష్, శమంత్ రెడ్డి, గబ్బర్ సింగ్, అశోక్, మల్లేష్, శ్రీకాంత్, లింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలం రైతుల సమస్యలు తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు

**తల్లాడ , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6**





భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ శ్రీ నంబూరి రామలింగేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రైతులతో సమావేశమై, పొలాలను పరిశీలించారు. ఆయనతో పాటు తల్లాడ మండల మాజీ అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఎకరానికి ఒక్క కట్ట యూరియా కూడా అందని దుస్థితి నెలకొంది. వరి పంటలు ఎదగక గిడసబారిపోతున్నాయి. ఇప్పటికైనా యూరియా ఇవ్వకపోతే మేము పెట్టిన పెట్టుబడే మాకు తిరిగి రాని పరిస్థితి వస్తుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మేమంతా నష్టపోతున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పై స్పందిస్తూ శ్రీ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు: కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తగినంత యూరియా సరఫరా చేసినా, రాష్ట్ర ప్రభుత్వం దానిని రైతులకు అందించకుండా నల్లబజారుకు మళ్లించడం వల్లే ఈ రోజు రైతులు రోడ్లమీదకు రావాల్సిన పరిస్థితి వచ్చింది. ఖమ్మం జిల్లాలో అత్యధిక వరి సాగు జరిగే సత్తుపల్లి నియోజకవర్గం, ముఖ్యంగా 20,000 ఎకరాలకు పైగా వరి పంటలు ఉన్న తల్లాడ మండలంలోనే ఈ విధంగా యూరియా కొరత రావడం, ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనం. రైతులను మోసం చేయడమే కాకుండా, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కేంద్రంపై ఆరోపణలు చేయడం అసభ్యకరమైన రాజకీయ నాటకం తప్ప మరొకటి కాదు. రైతులను వంచించే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా తక్షణమే యూరియా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తరువాత ఆయన తల్లాడ వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సందర్శించి, అధికారులను కలిసి రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. "ఏ గ్రామానికి వచ్చిందో ఆ గ్రామంలో రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే, బీజేపీ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపడుతుంది. రైతు భవిష్యత్తు దెబ్బతినే పరిస్థితిని మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల మాజీ అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గురుపూజోత్సవ పర్వదినాన అరుదైన గౌరవం

**- పిండిప్రోలు తెలుగు పండిట్ చింతపల్లి రాజశ్రీకి ఉత్తమ తెలుగు టీచర్ అవార్డు.**

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరు)**





తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల నందు తెలుగు పండిట్ గా పనిచేస్తున్న చింతపల్లి రాజశ్రీ కి అరుదైన గౌరవం దక్కింది గురుపూజోత్సవ పర్వదినాన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తెలుగు పండిట్ అవార్డును అందుకున్నారు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల లో తెలుగు విద్యాబోధనలో అత్యున్నత సేవలకు గాను జిల్లా స్థాయిలో ఈ ఉత్తమ తెలుగు పండిట్ ఎంపిక చేశారు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు పాఠశాల ఎంపిక కావడం చాలా గౌరవంగా ఉందని పాఠశాల లో అత్యుత్తమ సేవలు చేసినందుకుగాను 10వ తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్టు నందు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కృషి చేసినందుకు గాను మండలంలో పదో తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో తెలుగులో ఎక్కువ మార్కులు సాధించినందుకు గాను ఖమ్మం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిరాలుగా అవార్డును అందుకున్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదగా ఈ అవార్డు ప్రధాన ఉత్సవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పిండిప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయిలు పాఠశాల సిబ్బంది విద్యార్థులు అందరూ కలిసి తెలుగు పండిట్ రాజశ్రీకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు పాఠశాల తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసినారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రెడ్ క్రాస్ సొసైటీ వారి పురస్కారం పొందిన పిండిప్రోలు హై స్కూల్ హెచ్ఎం ఎం బి ఎన్ జ్యోతి

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా 11మంది ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛైర్మెన్ డా. వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షత వహించి, వారు మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదన్నారు. ఈరోజున మేము ఈ స్థాయిలో ఉన్నామంటే అది గురువుల వలెనే అని అన్నారు. ప్రేవైట్ విద్యా సంస్థలు కన్నా ప్రభుత్వ విద్యాసంస్థలలో మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పరిసే పుల్లయ్య మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులు ఉంటేనే దేశం బాగుపడుతుందని ఎందరినో అభివృద్ధి పదంలో నడిపించే వాడే ఉపాధ్యాయుడు. అలాగే మంచి పౌరుడుగా, ఉన్నత స్థాయిగా తీర్చిదిద్దేది ఒక్క ఉపాద్యాయుడు మాత్రమే అని అన్నారు. వక్తలు మాట్లాడుతూ భావి తరాలను తీర్చి దిద్దే ఉపాద్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు శ్రీయుతులు కేసాగాని వెంకటేశ్వర్లు, పిల్లి శ్రీనివాసరావు, చిలకబత్తిని కనకయ్య, కామర్తపు గోపాలరావు, ఎం.డి. బాబు గడదేసి వెంకటేశ్వర్లు, కొత్త సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి సుధాకర్, తాతా రాఘవయ్య, మంత్రిప్రగడ బాల నాగ జ్యోతి, కోట రామబ్రహ్మం గార్లను ఘనంగా సన్మానించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యులు భాస్కర్ గుప్తా జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. శ్రీమతి విజయలక్ష్మి, స్టేట్ కమిటీ మెంబర్ సాధినేని జనార్ధన్ రావు, సభ్యులు వేగినాటి లక్ష్మయ్య, ఏ. గోవర్ధన్ రావు, శ్రీహరి, జల్లా వెంకటేశ్వర్లు, అనాసి రాధాకృష్ణ, రాఘవయ్య, జి. వెంకటేశ్వర్లు, దుగ్గినేని శ్రీనివాసరావు, యస్. కృష్ణమూర్తి, పి. సుధాకర్, పరిస పుల్లయ్య జాన్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**- కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్6(తెలంగాణ పత్రిక)**




ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమడిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కరీంనగర్ అర్బన్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యా సంస్థల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటిల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వాహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యాక్షులు సీహెచ్ సంపత్ రావు, పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్, వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, బార విద్యాసాగర్, పీఈటీపీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డి తో పాటు పీడీ, పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలు మేరకు వాజేడు వెంకటాపురం మండలాల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో

వాజేడు (తెలంగాణ పత్రిక )సెప్టెంబరు 6.

వాజేడు మండల కేంద్రంలోని ఏడు చర్లపల్లి (కొత్తూరు) ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి అధ్యక్ష సమావేశం నిర్వహించగా. ఈ సమావేశానికి ములుగు జిల్లా పర్యవేక్షకులు ముఖ్య అతిథులుగా ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, మాదిగ ఎంఎస్పీ జాతీయ నాయకులు ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి చేతల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఇప్పుడు ఉన్నటువంటి పింఛన్లను రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వారు అధికారములోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తూ వస్తుంది. పెన్షను పెంపు విషయంలో జాప్యం ఏమా చేయటం ఏమాత్రం సరికాదని.మీ కాలయాపనతోనే పరిపాలన కొనసాగుతుందని పెన్షన్ దారులు వారి అగ్ర ఆవేశాలు రోడ్ల ఎక్కక ముందే, వితంతువులకు 4000 ,వృద్ధులకు, 4000 వికలాంగులకు 6000 , రూపాయలు చొప్పున, 20 నెల లా బకాయిలుని వెంటనే మంజూరు చేసి వృద్ధులను వితంతు ,వులను వికలాంగులను అభిమానాన్ని చూడాలని లేని పక్షం లో ఈనెల సెప్టెంబరు 8వ తేదీన చలో ములుగు



కలెక్టరేట్ ముట్టడి మహా వాజేడు నూగురు వెంకటా పురం మండలాల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం ఏడిచర్లపల్లి (కొత్తూరు) గ్రామంలో సభాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ములుగు జిల్లా పర్యవేక్షకులు ముఖ్య అతిథిగా ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ గారు ఎంఎస్పి జాతీయ నాయకులు ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి చాతాళ్ళ రమేష్ మాదిగలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వారు అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని మీ కాలయా పనతోని పరిపాలన కొనసాగుతుందని చేయూత పెన్షన్ దారులు వారి ఆగ్ర ఆవేశాలు రోడ్డుకితక ముందే వృద్ధులకు 4000 రూపాయలు వితంతులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూడగలగాలని లేని పక్షంలో VHPS ఈ నెల సెప్టెంబర్ 8,న చలో ములుగు కలెక్టరేట్ ముట్టడి (మహాధర్నా) పెద్ద ఎత్తున వృద్ధుల వితంతువులను మరియు వికలాంగులను సమీకరించి పోరాటం చేసి చేయుట పెన్షన్లు సాధిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో BJP ములుగు జిల్లా నాయకులు కందుల రామ్ కిషోర్ తోట శిరీష లక్ష్మి మధు శాంత అంకెరబోయిన వెంకటమ్మ ముత్తయ్య మాటూరు శాంత మాటూరి భద్రమ్మ ఉదయ గంపల కౌసల్య సీతమ్మ నాగలక్ష్మి సమ్మక్క అట్టం గౌరమ్మ నాంపల్లి కొమరయ్య బట్ట సమ్మక్క తోట చిన్న పాప చెంచులక్ష్మి చెన్నం పెద్ద సమ్మయ్య బోర వెంకటరమణ దళాయి శ్రీదేవి మల్లమ్మ కంపెల్లి లక్ష్మి తలండి కర్ణ చిన్న సమ్మయ్య చెన్నం శాంతారావు పాల్గొనడం జరిగింది.

# వినాయక నిమజ్జనంలో అపశృతి

– ట్రాక్టర్ ట్రాలీ నీ ఢీ కొట్టిన లారీ నలుగురికి గాయాలు...

కామారెడ్డి , సెప్టెంబర్6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణపతి నిమజ్జనం కోసం ట్రాలీ ట్రాక్టర్ ను తీసుకెళ్తుండగా లారీ ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి జాతీయ రహదారిపై క్యాసంపల్లి శివారులో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. దోమకొండకు చెందిన యువకులు రామారెడ్డి నుంచి గణపతి ట్రాలీని తీసుకుని వెళ్తున్నారు. ట్రాక్టర్ ఇంజన్ పై నలుగురు యువకులు కూర్చున్నారు. ట్రాలీ బైపాస్ రోడ్డుపై క్యాసంపల్లి శివారులోకి రాగానే వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని లారీ. ట్రాక్టర్ ట్రాలీని ఢీకొంది. ఈ ఘటనలో ట్రాక్టర్ ఇంజన్ పై కూర్చున్న నలుగురికి గాయాలయ్యాయి. దోమకొండకు చెందిన సాయికుమార్, శ్రీధర్‌లతో పాటు ట్రాక్టర్ నడుపుతున్న రాజయ్యకు గాయాలయ్యాయి. ఇందులో శ్రీధర్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ రిఫర్ చేసారు. మరొక



యువకుడిని సైతం నిజామాబాద్ కు రిఫర్ చేసినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోతారం లొంక రామన్న తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి 5.30 కోట్ల నిధులు మంజూరు

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథాలపూర్ మండలం కలికోట రోడ్డు నుండి పోతారం లొంక రామన్న తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్లు 30 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల మంజూరుతో తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. బిటి రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్‌లకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

# నేడే సంపూర్ణ చంద్ర గ్రహణం చూడవచ్చా

– లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి , సెప్టెంబర్ 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

చంద్రుడు భూమి సూర్యుడు ఒకే కక్ష్యలో చేరినప్పుడు భూ మి నీడ చంద్రునిపై పడుతుం ది. భూమి సూర్యుడుమరియు చంద్రుడు మధ్య ఉండడం తో చంద్రుడు సూర్యకాంతిని అందు కోలేక చీకటిగా కనిపిస్తుంది. ఇది పౌర్ణమి రోజున మాత్రమే జరుగు తుంది. చంద్రగ్రహణం పూర్తి అంశిక,పాక్షిక అంశిక అని రెండు రకాలుగా ఉంటుం ది. సెప్టెంబర్ 7వ తేదీన ఆది వారం రోజునరాహుగ్రస్తసంపూ ర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుం ది. 2025 లో 7 వ తేదీన ఏర్పడే చంద్ర గ్రహణంకు బ్లడ్ మూన్ అని పిలుస్తారు తెలుగులో రక్త చంద్రుడు అంటారు. భూమి వాతావరణం ద్వారాసూర్య కాంతి చంద్రుడి పై పడి పూర్తి ఛాయా ఎర్రగా కనపడుతుంది. మన దేశంలో అన్ని ప్రాంతాల తో పాటు ఆసియా, ఆస్ట్రేలి యా ,కొన్ని భాగాలు ఇస్టాన్ ఆఫ్రికాలలోకన బడుతుంది. రాత్రి 8.55 నిమిషాలకు గ్రహణ ఛాయా ప్రారంభమై 12 గంటల 22 నిమిషాల వరకు ఉంటుంది. ఈ గ్రహణం ఐదు గంటల 27 నిమిషాలుఉంటుం ది. సంపూర్ణ చంద్రగ్రహణం 82 నిమిషాలు ఉంటుంది. శాస్త్రీయంగా ఆలోచిస్తే గ్రహణసమ యంలో కాంతి తక్కువగా ఉండ టం వల్ల జీవులు తాత్కా లికం గా అసహజంగా ప్రవర్తించవచ్చు అందుకే పూర్వ కాలం లో జాగ్రత్తలు పాటించేవారు.సాంప్రదాయం ప్రకారం పౌర్ణమి రోజు గ్రహణం అంటే ఆరోజు స్నానం చేసి పుణ్యకార్యాలు చేయడం మంచిది జపము ధ్యానము మంత్రోచ్ఛరణ చేయడం పుణ్యకరం. బయటకు



వెళ్లకుండా ఇంట్లో ఉండడం మంచిది. గర్భిణీ స్త్రీలు కత్తె రలు వాడకూడదని అనే నమ్మకం ఉంది. శరీరానికి శనగ పిండి లేదా తిలనూనె రాసు కోవడం శుభప్రదం అని చెప్తారు. గృహాన్ని గంగాజలం లేదా పవిత్ర జలంతో శుభ్రం చేసుకోవాలి. ఇది నమ్మకంపై ఆధా రపడి ఉంది శాస్త్రీయత లేదు. సైన్స్ ప్రకారం గ్రహణా న్ని మేషం నుండి మీన రాశి వరకు అన్ని రాశులవారు చూడవచ్చు. పంచాంగం ప్రకారం కుంభ, మీనా రాశి వారికి మరియు శతాభి ష, పూర్వా భాద్ర నక్షత్రాల వారి కి అనుకూలం కాదు. గ్రహణసమ యానికి రెండు గంటల ముందు భోజనం చెయ్యాలి. గ్రహణం రోజు అందరుదుం :దుర్గాయె నమః చంద్రశేఖరాయ నమఃభగవతేరు ద్రాయనమః అని చదువుకుంటే మంచిది. చంద్ర గ్రహణం రోజు దేవాలయంలో కాని ఇంటి వద్దకానీ పురోహితులకు తమ శక్తి కొలది 1.25 కిలోల మినుములు, బియ్యం,ఆవు నెయ్యి, తెల్లని వస్త్రాలు దానం చేయాలి. ఎరుపు మంత్రం, జిష్టి, తేలు, పాము, పట్టుమొదలగు మంత్రాలు మంచి కొరకు చేసే మంత్రాలు నేర్చు కోవడంకు ఉత్తమం అయి



నధిగా భావిస్తారు. ఆరోగ్యముగా ఉన్నవారు చన్నీల తో గ్రహణ కాల సమయంలో చెయ్యాలి, రోగగ్రస్తులూ, ముసలి వారు గోరు వెచ్చని నీళ్లతో తలంటు స్నానము చెయ్యాలి.అదే రోజు గ్రహణ వీడుపు సమయంలోస్నానం చెయ్యాలని ఏమి లేదు .తిరిగి ఉదయం 8 వ తేదీసోమవారం నాడు చేయ వచ్చు.సంప్రదాయంవేరుశాస్త్రీయతవేరు.సంప్రదాయ ం వ్యక్తుల విశ్వాసాల పై ఆధార పడిఉంటుంది.శాస్త్ర వేత్తలు విద్యారులు విజ్ఞాన శాస్త్రాలు అధ్యయనం చేయు వారు బైనక్యులర్ సహాయం తో బ్లాడ్ మూన్ చూడవచ్చు శోధించ వచ్చు.గదాదారీయం అనే ప్రాచీన ధర్మశాస్త్ర గ్రంథం అందు ఇచ్చిన ప్రకారం గ్రహణ సమ యంలో చేసే స్నానమంత్ర:

స్వస్థానం గమ్యతాం రాహు కేతు త్యజ్యతాం సూర్య చంద్ర
సంగమ:
పరమ చండాలయెనేత్వం
మమ పాపక్షయం కురు!!
ముక్తి స్నాన మంత్ర
యథాపదో విముఖ్యో సి
రాహోకుతుర్వదన సంకటాత్!
తథా త్వం సంజ్ఞాయా నాథ
అపదో మాం విమోచయ

## అంగరంగ వైభవంగా మమత రోడ్ లోని SRK హెూమ్స్ 1 గణనాథుడి శోభాయాత్ర



తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6:

గణనాథుడి నిమజ్జన శోభాయాత్రలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మమత రోడ్ SRK హెూమ్స్-1 అపార్ట్మెంట్స్ వాసుల ఆధ్వర్యంలో శనివారం నాడు గణనాథుడి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పులు, మేళాలు, నృత్య ప్రదర్శనలు, భక్తి గీతాలతో ఊరేగింపులో వాతావరణం ఘనతతో మార్మోగింది. పిల్లలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా AMC కాంట్రాక్టర్ ఎల్లు విజయ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శోభాయాత్రలో పాల్గొని గణనాథుడి ఆశీర్వాదాలను పొందారు. స్థానికులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయ విలువలను కాపాడుతాయని అభిప్రాయపడ్డారు.

## డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో. సునీత



నూతనకల్ సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో సునీత సాధారణ ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ స్థానాలవారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా లను మరియు పోలింగ్ కేంద్రాల నమూనా జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నూతనకల్ నందు డిస్ప్లే(వెల్లడించడం) చేయటం జరిగింది. మొత్తం ఎంపీటీసీ స్థానాలు 10, పోలింగ్ స్టేషన్స్ 53, మొత్తం మండల ఓటర్లు 29,066. దీనిలో పురుషులు 14,503, మహిళలు 14,563 ధ్రువీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో సహెూద్యోగుల చేయూత



ఉమ్మడి నల్గొండ, తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఆపదలో మీకు మేమున్నామంటూ తమ ఔదార్యాన్ని చాటుకున్నారు సహుద్యోగులు. వేరాల్లోకెళ్తే స్యాట్ ఆర్ధి సంస్థలో గత కొంతకాలం పనిచేసిన కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన తోటి స్నేహితుడు సీనియర్ డిఆర్పి గూడపురి రాములు కుమారుడు గూడపురి ప్రవీణ్ ప్రమాదవశత్తు మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎస్ఆర్పి, డిఆర్పిలు ప్రవీణ్ దశదినకర్మ హాజరై శోక సంద్రంలో ఉన్న కుటుంబానికి 32,000/- ఆర్థిక సాయం అంద చేశారు. ఈ సందర్భంగా డిఆర్పి రాములు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రవీణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ పి, ఎస్ ఆర్ పి లు ములుగురి నాగరాజ్ వాడపల్లి రమేష్, బర్పటి ఉపేందర్, తీగల నాగయ్య, దాసరి నాగయ్య, జక్క నాగరాజ్ వంగూరి నాగేష్, పల్లెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

తెలంగాణ పత్రిక జిల్లా ఆర్సి, తుడుం జితేందర్, సెప్టెంబర్ 6:





జన్నారం మండలం బాదంపల్లి నుండి ధర్మారం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని ఎస్సై అనూష తెలిపారు. బీర్పూర్ కు చెందిన పూడూరి నరేష్ వయసు 28 సంవత్సరాలు విష్ణువర్ధన్ అనే ఇద్దరు బైక్పై వెళు ్తుండగా అదుపుతప్పి కాల్వలో పడిపోయారు. ఈ ప్రమాదంలో నరేష్ కు తలపై బలమైన గాయం తలగడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు, విష్ణువర్ధన్ కు గాయాలయ్యాయి. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదంపై నరేష్ తండ్రి పూడూరి గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## సౌత్ క్యాంపస్‌లో అతిథి అధ్యాపకులకు 11న ఇంటర్వ్యూలు

కామారెడ్డి, సెప్టెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు తెలంగాణ యూనివర్సిటీ లోని నూతనంగా ఏర్పడిన ఇంజనీరింగ్ కళాశాలలో అతిథి అధ్యాపకులకు రిక్రూట్మెంట్‌కు నోటిఫికేషన్ జారీ చేసినట్లు రిజిస్టర్ ఆశ్చర్య యాదగిరి తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, ఈ ఈ ఈ మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నెల 11న పరిపాలన భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిం చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

## చలో మానుకోట



- వికలాంగుల కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు చెలమల్ల వెంకన్న

గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, పొనుగోడు గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్దులు, వితంతువులు, గీత కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. తదానం తరం రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు చలమల్ల వెంకన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు సాంబయ్యలు మాట్లాడు తూ.. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరు వేల రూపాయలు అధికారం లోకి రాగానే ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని, ఈనెల 8వ తారీఖున చలో మానుకోట కలెక్టరేటు ముట్టడిని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, జిల్లా నాయకులు, మహిళలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న ప్రజలు

-మొదటిపేజీ తరువాయి:



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం ఇల్లు లేని పేదవారికి సొంత ఇల్లు కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రతి కుటుంబానికి సన్న బియ్యం సరఫరాపేద బడుగు బలహీన వర్గాల కలలను సాకారం చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల జల్లు కురిపిస్తోంది. ముఖ్యంగా నేతన్నలకు అండగా నిలుస్తూ, ప్రతి నేతన్నకు చేతినిండా పని కల్పిస్తూ, ఆత్మగౌరవంతో జీవించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. చిరకాలంగా ఎదురుచూస్తున్న గూడు, ఆహారం, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఇప్పుడు ప్రతి పేదవాడి గడప దాకా చేరుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో సంతోషపు వసంతాలు పూస్తున్నాయి. అభివృద్ధి సంక్షేమం అనే రెండు రెక్కలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలను కొత్త వెలుగులోకి తీసుకువస్తోంది. ప్రతి వర్గం ప్రజలకు చేరువవుతూ, ప్రతి పేదవాడి కల నెరవేర్చేలా పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రజలంతా సంబరాలు చేసుకుంటూ ప్రశంసల జల్లు కురిపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

# గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ

వాంకిడి ,సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని చిన్న వాంకిడి గ్రామంలో వినాయకుని మండపంలో గ్రామ గణేష్ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని ఆశీస్సులు తీసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ గణనాథుని దీవెనలు మండల ప్రజల పై ఉండాలని రైతులకు పంటలు బాగా పండి, సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిన్న వాంకిడి గ్రామ గణేష్ మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు కాంగ్రెస్ నాయకులు మండొకర్ అనిల్, సెల్వట్ కార్ పెంటు, దుర్గం శ్యాంరావు, సోమ, తిరుపతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు వేగం పెంచండి లబ్ధిదారులకు కలెక్టర్ సూచన

- దమ్మయపేట గ్రామస్థుల నుంచి వినతిపత్రం స్వీకరించిన కలెక్టర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మయపేట గ్రామాన్ని శనివారం కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. పలు ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన ప్రతి లబ్ధిదారుడు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే నిర్మాణం మొదలుపెట్టిన వారు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు ఇంటి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం, అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు పేర్కొన్న అంశాలు ఇవీ గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం లేదు.తొలగించిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ఏర్పాటు చేయాలి.వెటర్నరీ సెంటర్ మంజూరు చేయాలి. పంటలకు యూరియా ఎరువులు సమయానికి అందేలా చూడాలి.గ్రామపంచాయతీ చెత్త బండి రావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని తెలిపారు. పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నందున అధిక ఫీజులతో భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోని ప్రభుత్వ సెంటర్లలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ప్రతి సమస్యను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్, ఎంపీడీవోతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే.
-పిఎసిఎస్ల ద్వారా రైతులందరికీ యూరియా అందిస్తాం..
-పక్కా ప్రణాళికతో పంపిణీకి కృషి చేయాలి..
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

పెద్దపల్లి జిల్లా, ఆర్సి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి నియోజకవర్గంలో జిల్లాలోని రైతులకు సరిపడా యూరియా సక్రమంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు.మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచింది పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని,రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు.అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు.పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే

- అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ పౌరులను తయారు చేయాలి

కామారెడ్డి ,సెప్టెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు,ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్‌కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి, కోశాధికారి పర్ష వెంకటరమణ, ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం, రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్, సంతోష్, ధనుంజయ్, కాశీనాథంలు పాల్గొన్నారు

## విఘ్నేశ్వర సంఘం వారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి వారి నిమజ్జనోత్సవం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



సిరిసిల్ల సుభాష్ నగర్‌లో విఘ్నేశ్వర సంఘం వారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి వారి నిమజ్జనోత్సవం నేడు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు గణనీయుల సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు అర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. నినాదాలతో, మంగళ వాద్యాలతో ఊరేగింపుగా విగ్రహాన్ని సిరిసిల్ల వీధుల గుండా తీసుకెళ్లి మానేరు నదీ తీరానికి చేర్చారు. జనసందోహం మధ్య అర్చకులు మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం సిరిసిల్ల మానేరు జలాశయంలో వినాయకుడి నిమజ్జనం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.ప్రతి వీధి పండుగ వాతావరణంతో కళకళలాడగా, భక్తులు సంబరాలు చేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com